జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :242 | పేజీలు 8 | వెల : 5 | బుధవారం 21 మే 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| మల్టీకలర్ | బ్లాక్ & వైట్ పేజీ |
|---|---|
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.





## పెరిగిన పంటల దిగుడి...
# ధరలపై ప్రభావం

అమరావతి:రైతుల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్‌లో రైతాంగ సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది. రేషన్ స్థానంలో నగదు బదిలీపై చర్చ చేశారు. కేబినెట్ సమావేశంలో 45 నిమిషాలు వ్యవసాయరంగం, అన్నదాతల కష్టాలు, మార్కెటింగ్‌పై చర్చ జరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వివిధ పంటల దిగుబడులు పెరిగాయని అధికారులు సీఎంకు వివరించారు. అంతర్జాతీయ పరిణామాలు, దేశవిదేశాల్లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా వివిధ పంటల ధరలపై ప్రభావం పడినట్లు అధికారులు సీఎం చంద్రబాబుకు తెలిపారు. మిర్చి, పొగాకు, ఆక్వా, కోకో, చెరుకు, మామిడి వంటి పంట ఉత్పత్తుల ధరలు తగ్గడానికి గల కారణాలు వివరించారు. రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. వ్యవసాయ దిగుబడులు, గిట్టుబాటు ధరలు, నిత్యావసరాల ధరలపై ఆరుగురు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ– ఏర్పాటు– చేసింది. రైతులకు గిట్టుబాటు ధర దక్కేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేబినెట్ సబ్ కమిటీ నిరంతర పర్యవేక్షించనుంది. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని సీఎం చెప్పారు. ప్రధానంగా జగన్ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంశంపై కేబినెట్‌లో ప్రస్తావనకు వచ్చింది. మద్యం కుంభకోణం దర్యాప్తులో ఎవరు మాట్లాడవద్దని.. అనవసరంగా మాట్లా డితే మరో రకంగా వెళ్తుందని మంత్రు లకు సీఎం తెలిపారు. సిట్ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తోందని... వాళ్ళ పని వాళ్ళని చూసుకోని వ్వాలన్నారు. మద్యం కుంభకోణంపై మాట్లాడితే ఇంకో రకంగా ఉంటుందని... అందుకని దర్యాప్తు సంస్థలకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలని సూచించారు. మద్యం కుంభకోణంపై పత్రికల్లో వచ్చిన వార్తలు చూసి ఎవరు మాట్లాడవద్దని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా సాధించిన విజయాలు, ప్రజలు మనోభావాలపై వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చిద్దామని సీఎం అన్నారు. పంటలకు ఈ సారి ధరలు తగ్గాయని.. మానిటర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**రైతులను ఆదుకునేందుకు అన్ని చర్యలు**
**రేషన్ స్థానంలో నగదు బదిలీపై చర్చ**
**లిక్కర్ స్కామ్‌పై మాట్లాడకండి**
**కేబినేట్ భేటీలో సిఎం చంద్రబాబు సూచన**

వైజాగ్ డిప్యూటీ– మేయర్ ఎన్నిక వాయిదా పడటంపై మంత్రి స్వామిని సీఎం ప్రశ్నించారు. అలా జరగకుండా చూడాలని సీఎం కోరారు. రేషన్ సరఫరాకు ఎండీయూ వాహనాలను కేబినెట్ రద్దు చేసింది. వీటిపై తీసుకున్న రుణాలను ప్రభుత్వం చెల్లించి వాహనాల యజమానులకు ఇచ్చేయాలని నిర్ణయించింది. బియ్యం ఇచ్చే రోజు మినహా మిగతా రోజుల్లో వాళ్ళే వాడుకుంటున్నారని... ఇకపై రేషన్ బియ్యం రేషన్ దుకాణాల్లోనే ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. వికలాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు ఇంటికి వెళ్ళి బియ్యం ఇవ్వాలని సీఎం ఆదేశించారు.



# జూన్ 1నుంచి
## రేషన్ షాపుల్లోనే బియ్యం పంపిణీ

**డోర్ డెలివరీకి గుడ్‌బై చెప్పిన ప్రభుత్వం**
**వృద్ధులకు ఇంటి వద్దకే బియ్యం చేరవేత**
**కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన నాదెండ్ల**

**అమరావతి:** జూన్ ఒకటో తేదీ నుంచి చౌకధర దకాణాల ద్వారానే రేషన్ సరఫరా చేస్తామని, 66 ఏళ్లు పైబడిన వృద్ధులకు డోర్ డెలివరీ చేస్తాని ఏపీ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంత్రివర్గ సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథితో కలిసి నాదెండ్ల మనోహర్ మీడియాకు వెల్లడించారు. 29 వేల చౌక దుకాణాల ద్వారా గతంలో బియ్యం సహా ఇతర సరకుల సరఫరా జరిగేది. గత వైకాపా ప్రభుత్వం ఎండీయూల పేరిట ఈ వ్యవస్థను నాశనం చేసింది. 9,260 మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్‌ల కోసం రూ.1860 కోట్లు వృథా చేశారు. లబ్ధిదారులు తమ ఇబ్బందులను ఎవరికీ చెప్పుకోలేక పోయారు. 30శాతం మందికి రేషన్ అందడం లేదని ఐవీఆర్ఎస్ సర్వేలో తేలింది. రేషన్ సరఫరాకు వాహనాలు వచ్చాక జవాబుదారీ తనం లేదు, సరకులు ఎటు వెళ్తున్నాయో తెలియదు. వందల సంఖ్యలో క్రిమినల్ కేసులు ఈ వాహనాల ఆపరేటర్‌లపై నమోదయ్యాయి. బియ్యం అక్రమ రవాణా కోసం ఓ గ్రీన్ ఛానెల్ ఏర్పాటు– చేసుకున్నారు. 29వేల దుకాణాలకు 9వేల వాహనాలు సరిపోతాయా? దొంగలెక్కలు చూపి బియ్యం దారి మళ్లించారు. ఒక్కో వాహనానికి నెలకు రూ.27వేలు చొప్పున పౌరసరఫరాలశాఖ చెల్లిస్తోంది. చాలా అంశాలు పరిశీలించి వీటిని రద్దు చేయాలని నిర్ణయించాం. చౌక దుకాణాలు ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ వరకు అందుబాటు–లో ఉంటాయి. జూన్ 1 నుంచి చౌక దుకాణాల ద్వారా మాత్రమే రేషన్ సరఫరా అవుతుంది. 9,260 వాహనాలు ఉచితంగా ఆయా లబ్దిదారులకు బదలాయించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని వివరించారు.



# పనిచేసిన వారికే పార్టీలో పదవులు

**పైరవీ చేసి తెచ్చుకుంటే పక్కన పెడతాం**
**మినీ మహానాడులో భూమా అఖిలప్రియ వార్నింగ్**

నంద్యాల:మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సంచలన వ్యాఖ్యలు చేశారు.. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మినీ మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.. మాకు తెలియకుండా ఎవరైనా పదవులు తెచ్చుకుంటే వారిని నియోజకవర్గంలో కూడా అడుగుపెట్టనివ్వం అంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.. పదవులు ఇవ్వాలను కుంటే మొదటి నుంచి పార్టీలో ఉన్న వారికి మాత్రమే ఇవ్వండి అని సూచించారు.. లేకపోతే అసలు పని చేయని వాళ్లకి పదవులు ఇస్తే అది కరెక్ట్ కాదు అని హితవుచెప్పారు.. ఈ విషయం పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లనున్నట్టు వెల్లడించారు.. పార్టీ కోసం, భూమా కుటుంబం కోసం పనిచేసిన వారికి తప్పకుండా పదవులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ.. అయితే, వైసీపీ ప్రభుత్వ హయాంలోనే కాదు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా విపక్షాలతో పాటు–.. కొందరు సొంత పార్టీ నేతలను కూడా టార్గెట్ చేస్తూ భూమా అఖిల ప్రియ పలు సందర్భాల్లో సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే.. అయితే, ఇప్పుడు మినీ మహానాడు వేదికగానే.. అది కూడా పార్టీ నేతలపై భూమా అఖిలప్రియ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆళ్లగడ్డ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిపోయింది.

# స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జగన్ భేటీ



అమరావతి: అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం అంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి.. కొడతానంటే.. కొట్టమనండి.. కానీ, మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండని అంటూ జగన్ హెచ్చరించారు. మీకు శిక్ష తప్పదనన్నారు. వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశమైన జగన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూటమి సర్కార్, అధికారులు, పోలీసులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది.. కానీ, కలియుగంలో రాజకీయాలు చేయాలంటే భయం ఉండకూడదు.. కేసులకు, జైళ్లకూ భయపడకూడదు.. అలా అయితేనే రాజకీయాలు చేయగలం.. చంద్రబాబు చేస్తున్న రాజకీయాలు అలా ఉన్నాయి అని ఫైర్ అయ్యారు. ఇక, చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీచేస్తున్నాడని దుయ్యబట్టారు వైఎస్ జగన్.. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. తిరువూరులో సంఖ్యాబలం లేని చోటకూడా టీ–డీపీ పోటీ–కి ప్రయత్నంచేస్తోంది.. మెజార్టీ వైసీపీ ఉందంటే ఎన్నికను ఆపుతున్నారు.. పోలీసులు.. వైసీపీ వాళ్లని అరెస్టు చేస్తున్నారు. టీ–డీపీ వాళ్లని రోడ్డుపై విడిచిపెడుతున్నారు.. కానీ, రేపు కచ్చితంగా వైసీపీకి కార్యకర్తే నంబర్ వన్ అని పేర్కొన్నారు.. అన్యాయం చేయాల నుకుంటే చేయమనండి.. కొడతానంటే.. కొట్టమనండి.. కానీ, మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండి... మనకూ –టైం వస్తుంది.. అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం.. రి–టైర్డ్ అయిన వారిని కూడా లాక్కుని వస్తాం.. దేశం విడిచిపెట్టి వెళ్లినా సరే రప్పిస్తాం.. అన్యాయాలు చేసిన ఒక్కొక్కరికి సినిమాలు చూపిస్తాం అని హెచ్చరించారు. చంద్రబాబు నాటిని విత్తనాలు.. కచ్చితంగా ఈ పరిస్థితులకు దారితీస్తాయి.. మహిళలు అని చూడకుండా నెలలతరబడి జైళ్లలో పెడుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు వైఎస్ జగన్.. ఒక కేసులో బెయిల్ వస్తుంది, అది రాగానే మరో కేసు పెడుతున్నారు.. ఇలా కేసులు మీదు కేసులు పెడుతున్నారు.. వల్లభనేని వంశీ విషయంలో ఇలాగే చేశారని ఆవేదన వ్యక్తం చేశారు..



## రాజ్‌భవన్ చోరీ కేసులో ట్విస్ట్

హార్డ్ డిస్క్ చోరీలో శ్రీనివాస్ హస్తం
మార్ఫింగ్ ఫోటోలు డిలీట్ చేసేందుకే శ్రీనివాస్ యత్నం
ఎలాంటి ఫైళ్లు మాయం కాలేదని పోలీసుల గుర్తింపు

2వ

## వక్ఫ్ చట్టంపై మరోమారు సుప్రీం విచారణ

ప్రతిపాదిత మూడు అంశాలపైనే విచారణ
సుప్రీంను కోరిన కేంద్ర ప్రభుత్వం

2వ



## మినీ అంగన్‌వాడీల జీతాలు పునరుద్ధరించాలి



పెంచిన జీతాలు ఎలా తగ్గిస్తారో చెప్పాలి
తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా
సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

2వ

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం

# వక్ఫ్ చట్టంపై మరోమారు సుప్రీం విచారణ

న్యూఢిల్లీ: వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఏదైనా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తే.. దాన్ని మూడు అంశాలకే పరిమితం చేయాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. వక్ఫ్ చట్టంపై దాఖలైన పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరపున వాదనలు వినిపిస్తూ.. గత బెంచ్ లాగానే విచారణను పరిమితం చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్ ధర్మాసనానికి తెలిపారు. కోర్టు మూడు అంశాలను గుర్తించిందని తుషార్ మెహతా తెలిపారు. ఆ మూడు అంశాలపై సమాధానం ఇచ్చామని.. తాజాగా పిటిషనర్లు లిఖితపూర్వక సమర్పణల్లో అనేక ఇతర అంశాలను లేవనెత్తుతున్నారన్నారు. తాము మూడు అంశాలపై అఫిడవిట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలనేది కేంద్రం తరపున విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ వాదనను పిటిషనర్లు వ్యతిరేకించారు. పిటిషనర్ల తరపున హాజరైన న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి సొలిసిటర్ జనరల్ వాదనను వ్యతిరేకించారు. ఇంతకు ముందు ఏప్రిల్ 17న జరిగిన విచారణలో వక్ఫ్ బై-యూజర్‌తో సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీ-నోటిఫై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అలాగే, వక్ఫ్ బోర్డులలో కొత్త నియామకాలు చేపట్టబోమని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇదిలా ఉండగా.. మూడు అంశాల విషయానికి వస్తే.. వక్ఫ్ బై యూజర్ లేదంటే.. వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారం కాగా.. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లింలు వ్యతిరేకించడం రెండో అంశం కాగా.. మూడో అంశం నిబంధనకు సంబంధించింది. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుంచి కలెక్టర్ అధికారం ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం మంగళవారంనాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఆమోదించిన చట్టం రాజ్యాంగబద్ధమేననే భావన ఉందని, స్పష్టమైన సందర్భం వెల్లడి కానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోకూడదని అన్నారు. మరీ ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదన్నారు. అంతకన్నా తాము చెప్పవలసిన అవసరం లేదని చెప్పారు. వక్ఫ్‌ను స్వాధీనం చేసుకోవడం ఈ చట్టం ఉద్దేశమని పిటిషనర్ల తరఫు లాయర్ కపిల్ సిబాల్ అన్నప్పుడు సీజేఐ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.
వక్ఫ్ చట్టంపై గత విచారణ సందర్భంగా, మూడు అంశాలపై మధ్యంతర ఆదేశాలు జారీ చేయడానికి వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించమని, ఈ మూడు అంశాలపై వెంటనే ఎలాంటి చర్యలు తీసుకోమని సుప్రీంకోర్టుకు గత విచారణలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాగా, మంగళవారంనాడు విచార సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, వక్ఫ్ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి విచారణను మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. కోర్టు గుర్తించిన మూడు అంశాలకు తాము సమాధాం దాఖలు చేశామన్నారు. అయితే ఇప్పుడు పిటిషనర్ల లిఖిత పూర్వక సమాధానాలు ఇతర అంశాలను ప్రస్తావించాయని, విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు.ఈ కేసును విచారించి, మధ్యంతర ఉపశమనం ఎక్కడ ఇవ్వచ్చో పరిశీలిస్తామని గత
సీజేఐ సంజీవ్ ఖాన్నా చెప్పారని, అందువల్ల కేవలం మూడు అంశాలకే తాము పరిమితమవుతామని చెప్పలేమని అన్నారు. వక్ఫ్ భూములను లాక్కోవడానికే చట్టం తెచ్చారని సిబాల్ వాదించారు. ఎలాంటి పక్రియ లేకుండా వక్ఫ్ ఆస్తులను లాక్కోవడమే చట్టం ఉద్దేశమన్నారు.

# రాజ్‌భవన్ చోరీ కేసులో ట్విస్ట్

హైదరాబాద్: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన రాజ్‌భవన్ చోరీ కేసులో మరో ట్విస్ట్ బయటపడింది. తోటి మహిళా ఉద్యోగిని ఫోటోలు మార్ఫింగ్ చేసి రాజభవన్ ఉద్యోగి భయభ్రాంతులకు గురిచేసినట్లు పోలీసులు విచారణలో బయటపడింది. రాజ్‌భవన్‌లో చోరీ కేసులో నిందితుడిని పంజాగుట్ట పోలీసులు రెండుసార్లు అరెస్ట్ చేశారు. మార్ఫింగ్ ఫొటో విషయంలో మొదటి సారి అరెస్ట్ చేయగా.. రెండో సారి రాజభవన్‌లోని హార్డ్ డిస్క్ చోరీ కేసులో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సస్పెండ్ అయినప్పటికీ సెక్యూరిటీ-ని మాయ చేసి నైట్ -టైంలో ఎంట్రీ- ఇచ్చినట్లు- పోలీసులు గుర్తించారు. అయితే ఆ ఉద్యోగి వారంలో రెండు సార్లు అరెస్ట్ కావడం సంచలనం రేపుతోంది. రాజ్ భవన్‌లో ఉద్యోగం చేస్తున్న శ్రీనివాస్ తన తోటి మహిళకు కొన్ని మార్ఫింగ్ ఫోటోలను చూపించాడు. ఎవరో తనకు ఈ ఫోటోలు పంపిస్తున్నారు జాగ్రత్త అని చెప్పాడు. ఇంకా చాలా ఫోటోలను తన స్నేహం కూడా పంపించాడని భయపెట్టాడు. దీంతో కలవరానికి గురైన మహిళ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు..ఆ మార్ఫింగ్ ఫోటోలను శ్రీనివాస్ పంపించాడని తేల్చారు. దీంతో వెంటనే శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి వారం కింద రిమాండ్‌కు పంపారు. ఈ ఘటనతో రాజ్‌భవన్ అధికారులు శ్రీనివాస్‌ను సస్పెండ్ చేశారు. జైలుకు వెళ్లిన శ్రీనివాస్ రెండు రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు.
జైలు నుంచి వచ్చిన అతడు రాత్రి సమయంలో సెక్యూరిటీని మభ్యపెట్టి లోపలికి వెళ్లాడు. తన కంప్యూటర్‌లో ఉన్న హార్ డిస్కును చోరీ చేసుకొని వెళ్లిపోయాడు. ఈ సంఘటనపై పోలీసులకు రాజభవన్
అధికారులు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన అధికారులు సీసీ కెమెరాల ద్వారా శ్రీనివాస్ చోరీని గుర్తించారు. అతడిని అరెస్ట్ చేసిన పోలీసులు హార్డ్ డిస్క్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ హార్డ్ డిస్క్‌లో మహిళకు సంబంధించిన ఫోటోలు ఉండడంతో ఆ సాక్ష్యాలను డిలీట్ చేసే ప్రయత్నంలో చోరీకి పాల్పడ్డాడని తెలిసింది. దీంతో శ్రీనివాస్‌ను పోలీసులు రెండో సారి జైలుకు పంపారు. తొలుత రాజ్‌భవన్‌లో కేవలం హార్డ్ డిస్క్‌లు, ఫైళ్లు మాయం అయినట్లు- ప్రచారం జరిగింది. అయితే ఫైళ్ల మాయంపై పంజాగుట్ట ఏసీపీ మోహన్ కుమార్ వివరణ ఇచ్చారు. రాజ్ భవన్‌లో పనిచేసే ఓ మహిళ.. తన ఫోటోలను ఐటీ- ఉద్యోగి శ్రీనివాస్ మార్ఫింగ్ చేసినట్లు- తెలిపారు. మహిళ ఫిర్యాదు మేరకు ఈనెల 12న శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించామని.. ఈ ఘటన తర్వాత శ్రీనివాస్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారన్నారు. మార్ఫింగ్ చేసిన ఫోటోలు, వీడియోలు ఉన్న హార్డ్ డిస్క్‌ల కోసం శ్రీనివాస్ మళ్ళీ రాజ్ భవన్‌కు 14న వచ్చాడని.. హెల్మెట్ ధరించి హార్డ్ డిస్క్‌లను దొంగిలించాడన్నారు. దీనిపై దర్యాప్తు చేసి శ్రీనివాస్‌పై మరో కేసు నమోదు చేశామని.. 15న అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించామని తెలిపారు. రాజ్ భవన్‌లో ఎలాంటి డాక్యుమెంట్లు-, ఫైల్స్ చోరీ అవ్వలేదని.. రాజ్ భవన్‌లో ఎలాంటి బయట వ్యక్తుల చోరీ జరగలేదని ఏసీపీ మోహన్ కుమార్ స్పష్టం చేశారు.

# విదేశాంగ విధానంపై ప్రపంచ దేశాలకు వివరణ

న్యూఢిల్లీ:ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత విదేశాంగ విధానాన్ని ప్రపంచ దేశాలకు వివరించేందుకు తనను ఎంపిక చేయడంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ లేఖ రాశారు. భారత్‌కు ప్రాతినిధ్యం వహించే బాధ్యతను తనపై విశ్వాసంతో అప్పగించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. తన తార్కిక, భాషా పటిమకు అనుగుణంగా ప్రధాని మోదీ ఎంపిక ఉందని వ్యాఖ్యానించారు. విమర్శకులను తికమక పెట్టేలా ఉన్న ప్రధాని నిర్ణయం అత్యున్నత పాలనా ప్రమాణాలకు అనుగుణంగా ఉందనీ కితాబునిచ్చారు.దేశాన్ని బలోపేతం చేసేందుకు అన్ని వర్గాల వారిని కలుపుకుని వెళ్లాలన్న కృతనిశ్చయం ప్రధాని నిర్ణయంలో ప్రతిఫలిస్తోందని వ్యాఖ్యానించారు. సంక్లిష్ట ఆంగ్ల భాషలో లేఖ రాసిన శశి థరూర్.. ప్రస్తుత పరిస్థితులను ప్రతిఫలించేలా పదజాలాన్ని ఎంచుకున్నట్టు- వివరించారు. మిలిటరీ చర్యల తర్వాత భారత్ వ్యూహాత్మక అవసరాలను ప్రపంచ వేదికలపై వివరించేందుకు తనను, ఇతర ఎంపీలను మోదీ ఎంపిక చేశారని అన్నారు. స్వతంత్ర అభిప్రాయాలున్న వ్యక్తులకు ప్రాధాన్యం ఉంటుందన్న రాజకీయ సంకేతం కూడా ఇందులో ఇమిడి ఉందని తెలిపారు. దౌత్యపరంగానూ ఇది తగిన చర్యని అభిప్రాయపడ్డారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చర్యకు అదే స్థాయిలో సంక్లిష్ట భాషతో జవాబిచ్చానని శశిథరూర్ అన్నారు. భారత్ ఉద్దేశాలు, ఆందోళనను ప్రపంచ దేశాలు అర్థం చేసుకునేలా తన దౌత్య పరిజ్ఞానం, భాషా నైపుణ్యాలతో వెల్లడిస్తానని అన్నారు. వివిధ దేశాల వారికి చేరేలా భారత వాణిని తగిన రీతుల్లో వినిపిస్తానని మాటిచ్చారు. ఈ మిషన్ ఫలితం ఎలా ఉన్నప్పటికీ భారతదేశ ప్రయోజనాల కోసం కట్టు-బడి ఉంటానని తెలిపారు. ఆంగ్ల భాషపై ఇంగ్లీష్ సాహిత్యవేత్తలతో సమానమైన పట్టున్న ఎంపీ శశి థరూర్ రాసిన ఈ లేఖ ప్రస్తుతం నెట్టింట పెద్ద చర్చకే దారి తీసింది. లేఖలోని పదజాలం, భావాల లోతు, అందులోని నిగూఢార్థాలను మెదడుకు ఎక్కించుకునేందుకు జనాలు విశ్వప్రయత్నం చేస్తున్నారు. తాము డిక్షనరీలు ముందేసుకుని కూర్చొని లేఖను చదువుతున్నామని కొందరు సెటైర్లు సైతం పేల్చారు.

# మినీ అంగన్‌వాడీల జీతాలు పునరుద్ధరించాలి

హైదరాబాద్: మినీ అంగన్వాడీ కార్యకర్తలను అంగన్వాడీలుగా గుర్తించి పూర్తి జీతం చెల్లించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. అంగన్వాడీలుగా గుర్తించి ఏడాది దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇప్పటికీ పెరిగిన జీతం ఇవ్వలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఇచ్చిన జీవోను కాపీ కొట్టి రేవంత్ సర్కార్ ప్రచారం చేసుకున్నదని మండిపడ్డారు. మూడు నెలలు మాత్రమే పెంచిన జీతం ఇచ్చి గతేడాది కాలంగా వారిని పాత జీతానికే పని చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జీతాన్ని రూ.13,650 నుంచి తిరిగి రూ.7,800కి తగ్గించడం దారుణమని, బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమోనని ఎద్దేవా చేశారు. అన్నింటా తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ
మేరకు సిఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు లేఖ రాశారు. జనవరి 2024 నుంచి 12 నెలలకు పెరిగిన జీతాలు పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్‌చేశారు. అంగన్వాడీ కేంద్రాలుగా మారిన ప్రతీ చోట హెల్పర్లను నియమించాలన్నారు. మే నెల పెరిగిన జీతాలు అందని జిల్లాల్లో తక్షణమే చెల్లించాలన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న మహిళల కడుపు కొడుతున్నారని మండిపడ్డారు. మే నెల జీతాన్ని 8 జిల్లాల్లో మాత్రమే ఇచ్చి మిగతా జిల్లాల వారికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు ప్రచార సాధనాలు కాదని, వారికి నిజమైన గౌరవం ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మినీ అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న మానసిక వేదన, వారి కుటుంబాలు ఎదుర్కొంటు-న్న ఇబ్బందుల గురించి మీ దృష్టికి తీసుకురాదలిచాను. రాష్ట్రవ్యాప్తంగా 3,989 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలున్నారు .వీరంతా మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అత్యంత పేదవర్గాలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారు. మినీ అంగన్వాడీ కార్యకర్తల కష్టాలను గుర్తించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 5న వారికి అంగన్వాడీలుగా పదోన్నతి కల్పిస్తూ జీవో జారీ చేసింది. అయితే, ఎన్నికల కోడ్ కారణంగా ఈ ఉత్తర్వులు అమలు కాలేదు.

# కాళేశ్వరంలో అవినీతి వెలికి తీసే పనిలో కమిషన్



హైదరాబాద్: రాజకీయ కక్షతో కాదు, కేవలం అవినీతి చెందిన బాధ్యులను వెలికితీసే ఉద్దేశంతోనే కాళేశ్వరంపై విచారణ జరుగుతోందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేసే పార్టీ కాంగ్రెస్‌లో వివక్షకు అవకాశం లేదు. వివేక్, వంశీలపై ఎలాంటి వివక్ష లేదని పేర్కొన్నారు.తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జరుగుతున్న వివాదాల నేపథ్యంలో తాజాగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరంలో తప్పులు జరిగాయనే కారణంతోనే కమిషన్ కొంత సమయం తీసుకుని నివేదిక రూపొందించిందని ఆయన అన్నారు. కాళేశ్వరం విచారణలో కేసీఆర్, ఈటెల, హరీష్ రావులపై ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడం ముఖ్యమైన పరిణామంగా అభివర్ణించారు. వారు తప్పు చేయలేదంటే వివరణ ఇవ్వాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరంలో తప్పు జరిగిన విషయాన్ని కమిషన్ తేల్చిందని తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. విచారణ కమిషన్ శీలాన్ని శంకించాల్సిన అవసరం లేదు.. సాంకేతిక సమాచారం కోసం ఆలస్యం జరిగిందని అన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సరే, శిక్ష తప్పదని.. కేసీఆర్ అమెరికా పారిపోవాలని చూస్తున్నట్టున్నారని వ్యాఖ్యానించారు. అలాంటి పని చేయొద్దని, ప్రభాకర్ రావు వెళ్లినట్టు- మీరు పోకండని హెచ్చరించారు. అలాగే కాళేశ్వరం నీటిని లిఫ్ట్ చేయడానికి కాదు, క్యాష్ లిఫ్టింగ్ చేయడానికే వాడుకున్నారు. తెలంగాణను దొంగల దొడ్డిగా మార్చారు అంటూ మండిపడ్డారు. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో ఒక్క పిల్లర్ అయినా కూలిందా? కానీ కన్నెపల్లె పంపు హౌస్ ఎందుకు మునిగిందని నిలదీశారు.మరోవైపు ఈటెలపై కూడా సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. ఈటెలను బీజేపీలోకి కావాలనే పంపించారా కేసీఆర్? బీఆర్ఎస్ లో అక్రమాలు చేసిన తర్వాతే ఆయన పార్టీ మారారన్న అనుమానాలు ఉన్నాయి. ఇప్పుడు సీల్డ్ కవర్ కోసం వెయిటింగ్‌లో ఉన్నారని వ్యాఖ్యానించారు. అలాగే కిషన్ రెడ్డి లాంటి బానిసలతోనే దేశానికి నష్టం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసారు. దేశానికి ద్రోహం చేస్తున్న వాళ్ల పట్ల బీజేపీకి విధానం లేదని, రాహుల్ గాంధీ మీద మాట్లాడే అర్హత బీజేపీ నేతలకు లేదని ఆయన అన్నారు. బీజేపీ నేతలు ఎవరైనా దేశ స్వాతంత్రంలో పాల్గొన్నారా..? అంటూ ప్రశ్నించారు. పాకిస్తాన్ కు సమాచారం ఇచ్చిన కేంద్ర మంత్రి దేశ ద్రోహి కాదా.. కిషన్ రెడ్డి నల్లి కుట్ల లెక్క ఉంటాడని ఘాటు వ్యాఖ్యలు చేసారు. బీజేపీ కాదు.. బూతు జనతా పార్టీ, నీఛాతి నీచమైన బాషా.. సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని.బిజెపి పార్టీపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర విమర్శలు చేశారు. బిజెపి అంటే. భారతీయ జనతా పార్టీ కాదని.. అది బూతు జనతా పార్టీ అని మండిపడ్డారు. బిజెపి సోషల్ మీడియా వాళ్లకు సిగ్గు, లజ్జ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గాంధీ భవన్ లో అద్దంకి మీడియాతో మాట్లాడుతూ.. 'బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నల్లికుట్లోడి లాగ కనిపిస్తాడు.. కానీ ఇంత నీచపు సోషల్ మీడియా నడిపిస్తున్నాడు. వాళ్ల మీద కేసు పెడదామంటే ఒక్కరికి కూడా మొహం ఉండదు. నా పాత వీడియోలు తీసుకొచ్చి బుద్ధి లేకుండా ట్రోల్ చేస్తుందని దుయ్యబట్టారు. ప్రపంచంలో మూడు జెండర్స్ ఉన్నాయని.. బిజెపి వాళ్ళు ఏ జెండరో తేల్చుకోవాలని చురకలంటించారు. మీలాంటి బూతు భాష వాడే జాతి.. ఈ భూమి మీద ఎక్కడ లేదని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ధ్వజమెత్తారు.

# ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల చర్చలు

## ఉద్యమ కార్యాచరన వాయిదా

**అమరావతి:** ఉపాధ్యాయ సంఘాలతో ఏపీ ప్రభుత్వ చర్చలు ఫలించాయి. దీంతో ఉద్యమ కార్యాచరణను ఉద్యోగ సంఘాలు తాత్కాలికంగా వాయిదా వేసుకున్నాయి. సమాంతర మాధ్యమం విషయంలో మాత్రం మంత్రి నారా లోకేష్‌తో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకోనున్నారు. మంగళవారం ఉపాధ్యాయ సంఘాలతో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ సచివాలయంలో చర్చించారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక తరఫున చర్చలు ఫలించినట్లు వారు ప్రకటించారు. ఎస్‌జీటీలకు మాన్యువల్ పద్ధతిలో బదిలీలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఒప్పుకుందని చెప్పారు. ఉన్నత పాఠశాలల్లో 49 దాటిన తరువాత 2వసెక్షన్ ఏర్పాటు చేసేందుకు సర్కార్ అంగీకరించింది. ఫౌండేషన్ పాఠశాలల్లో 20 రోల్ దాటిన తరువాత 2వ పోస్టు ఇస్తామని.. ఉన్నత పాఠశాలల్లో నిర్వహించే ప్రాథమిక పాఠశాలలు విడిగా నిర్వహిస్తామని కూడా ప్రభుత్వం అంగీకారం తెలిపింది. అలాగే వర్క్ లోడ్ ఎక్కువయ్యే సందర్భంలో వర్క్ లోడ్ ఉన్న సబ్జెక్టులకు అవసరం మేరకు అకడమిక్ ఇన్ స్ట్రక్టర్, సర్‌ప్లస్ ఉపాధ్యాయులను సర్దుబాటు-చేయడానికి కూడా ప్రభుత్వం అంగీకరించింది.

# యూ ట్యూబర్ జ్యోతి మల్హోత్రా పై ప్రశ్నలు

న్యూఢిల్లీ:హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాపై దేశద్రోహం ఆరోపణలతో విచారణను భారత ఇంటెలిజెన్స్ ముమ్మరం చేసింది. ఈ కేసులో పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్, ఢిల్లీలోని పాక్ హైకమిషన్ అధికారుల పాత్రను లోతుగా పరిశీలిస్తుంది. ఈ కేసును ఫెడరల్ యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి అప్పగించాలని ఆలోచనలో కేంద్ర హోం శాఖ ఉంది. ఈ ఏజెన్సీ దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన కేసులను మరింత లోతుగా దర్యాప్తు చేస్తుంది. కాగా, పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌తో జ్యోతి మల్హోత్రాకు ఉన్న సంబంధాలు, ఆమె అంతర్జాతీయ పర్యటనలు, సమాచార బదిలీపై మరిన్ని వివరాలను సేకరించడానికి ఈ ఏజెన్సీ ఎం-కై-÷-వరీ చేయనుంది. అయితే, జ్యోతి మల్హోత్రా వెనుక భారీ కుట్ర దాగి ఉందని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానిస్తున్నాయి. యూట్యూబర్ జ్యోతితో సహా మొత్తం 14 మంది పాక్ గూఢచారులను ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో అరెస్టు చేశారు. ఈ వ్యక్తులు పాకిస్తాన్ ఐఎస్ఐకి ఏజెంట్లు-గా, ఇన్ఫార్మర్లుగా పని చేసినట్లు విచారణలో తేలింది. గత రెండు వారాలుగా నార్త్ ఇండియాలోని వివిధ ప్రాంతాల్లో ఈ అరెస్టులు కొనసాగాయి. దర్యాప్తు సంస్థలు జ్యోతి మల్హోత్రాతో సంబంధం ఉన్న దేశంలోని ఇతర వ్యక్తులను కూడా విచారణ చేస్తున్నారు. ఈ కుట్రలో పాకిస్తాన్ హైకమిషన్ అధికారుల పాత్రపై కూడా ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా పై అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఎన్ఐఏ, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు వివిధ కోణాల్లో ఆమె నుంచి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్, దుబాయ్‌ల్లో ఆమె చేసిన పర్యటనలపై వారు ప్రధానంగా దృష్టిసారించారు. నిందితురాలిని విచారించేందుకు ఎన్ఐఏ బృందం ఇక్కడికి వచ్చిందని హిస్సార్ ఎస్పీ శశాంక్‌కుమార్ సావన్ మీడియాకు వెల్లడించారు. ఇప్పటివరకు సేకరించిన సమాచారం ప్రకారం 2018లో ఆమెకు పాస్‌పోర్టు వచ్చింది. 2028 వరకు దానికి గడువు ఉంది. పాస్‌పోర్టు వచ్చినప్పటినుంచి ఆమె పాకిస్థాన్, చైనా, దుబాయ్, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, ఇండోనేసియాల్లో ప్రయాణించింది. ఆ పర్యటనల గురించి సమాచారం సేకరిస్తున్నాం అని ఓ అధికారి వివరాలు వెల్లడించారు. ఈ కేసును ఫెడరల్ యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేటింగ్
ఏజెన్సీకి అప్పగించే అంశాన్ని హోంశాఖ పరిగణనలోకి తీసుకోవచ్చు. పాక్ హైకమిషన్ అధికారులు, పాక్ ఇంటిలిజెన్స్ విభాగానికి చెందిన వ్యక్తులు.. ప్రచారం కోసం, సమాచారాన్ని సేకరించడానికి ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లను ఉపయోగించు కుంటున్న కుట్ర కోణాన్ని దర్యాప్తు చేసేందుకు ఆ మేరకు నిర్ణయం తీసుకోవచ్చని తెలుస్తోందని సమాచారం. తాజా అరెస్టులతో భారత్‌లో గూఢచర్యం నెట్‌వర్క్‌ను నిర్వహించడానికి
సాంకేతికతను ఉపయోగించుకుంటున్న తీరు బయటపడిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. పాక్-అఫ్గాన్ సరిహద్దు వరకు జ్యోతికి సంబంధాలు ఉన్నాయని తెలిపాయి. ఆ సరిహద్దు ప్రాంతం ఉగ్రవాద కార్యకలాపాలకు పేరు పొందింది. అలాగే మనుషుల సంచారంపై ఆంక్షలు ఉన్నాయి. పాకిస్థాన్‌తో సంబంధం ఉన్న గూఢచర్య నెట్‌వర్క్‌పై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. రెండు వారాల వ్యవధిలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సహా 12 మందిని అరెస్టు చేశారు. పంజాబ్‌లో ఆరుగురు, హరియాణాలో ఐదుగురు, ఉత్తర్‌ప్రదేశ్‌లో ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో
ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు- అధికారులు తెలిపారు. నిందితులు పాక్ నిఘా వర్గాలకు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు- ఇప్పటివరకు చేపట్టిన దర్యాప్తులో వెల్లడైందన్నారు. వారి ఆర్థిక లావాదేవీలను సునిశితంగా పరిశీలిస్తున్నామని, ఎలక్ట్రానిక్ పరికరాల ఫోరెన్సిక్ విశ్లేషణ కూడా జరుగుతోందని చెప్పారు.

# ట్రంప్ తీరుతో ఆర్థికరంగంపై ప్రభావం !

దేశీయంగా వృద్ధి తగ్గడం మారకంపై తీవ్రంగా పడుతోంది. అయమెనికా దూకుడు విధానాలు, భారత్ లక్ష్యంగా విపరీతంగా టారిఫ్‌లు విధించడంతో అంతర్‌ఆజతీయంగా భారత్ మార్కెట్లు కూడా ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. మనెగుమతలుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ క్రమంలో అమెరికా తీరు భారత్కు పరీక్షా మారింది. చైనా ఎదురుదాడితో కొంత మేరకు దిగి వచ్చిన ట్రంప్ భారత్ విషయంలో మంకుపట్టుతో ఉన్నారు. మరీ ముఖ్యంగా ఇటీవలి పాక్‌తో కాల్పుల తరవాత ట్రంప్ తీరులో మార్పు మరీ విపరీతంగా ఉంది. రోణ రంగంలో భారత్ ఆధిపత్యాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. భారత్‌ను ఇరుకున పెట్టే చర్యలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. భారత్‌తో సంబంధాలు, వాణిజ్యం విషయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలను కలిగిస్తున్నది. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడు అయినప్పటి నుంచి పలు వ్యతిరేక నిర్ణయాలు ప్రకటిస్తున్నారు. ట్రేడ్ టారిఫ్‌లు, ఇటీవల భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులలో ఆయన వ్యవహరించిన తీరు, కాశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వంపై ప్రతిపాదన తీవ్ర ఆశ్చర్యానికి గురి చేసింది. అరబ్ దేశాల పర్యటనలో ఉన్న ట్రంప్.. విదేశీ గడ్డపై మాట్లాడుతూ భారత్‌లో యాపిల్ కంపెనీ కార్యకలాపాలపై అసంతృప్తి వెళ్లగక్కిన తీరు కూడా ఆందోళనను, అనుమానాలను రేకెత్తించింది. ఈ క్రమంలో రోజురోజుకు రూపాయి విలువ పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. మన ఆర్థిక వ్యవస్థ బలంగా లేదనడానికి ఇంతకన్నానిదర్శనం అక్కర్లేదు. గత కొన్ని మాసాలుగా రూపాయి పతనం వల్ల దిగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అలాగే విదేశీ మారక నిల్వలపై కూడా ప్రభావం పడుతోంది. రూపాయిని నిలబెట్టే చర్యలేవీ ప్రభుత్వం తీసుకోవడం లేదు. దీంతో ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరిగి, పేదలకు శరాఘాతంగా పరిణమిస్తోంది. డాలర్‌కు రూ.85.50 మధ్య మారకపు రేటు కొనసాగుతోంది. తాజాగా 86కు చేరువలో ఉంది.రిజర్వుబ్యాంక్ దగ్గర ఉన్న విదేశీ మారక నిల్వలను మార్కెట్ లోకి అదనంగా విడుదల చేసినప్పటికీ, రూపాయి విలువ పతనం ఆగడంలేదు. ఇబ్బడిముబ్బడిగా దిగుమతులు కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి. అలాగే జిఎస్టీ పోటుతో దేశీయంగా ధరలు విపరీతంగా పెరుగుతూ పోతున్నాయి. దీనిని తగ్గించాలన్న డిమాండ్‌ను పట్టించు కోవడం లేదు. ప్రజల్లో కొనుగోలు శక్తిని పెంచే చర్యలేవీ చేయడం లేదు. రూపాయి విలువ డాలర్÷-తో పోల్చుకున్నప్పుడు అతి తక్కువకు పడిపోయింది. విదేశీ మారకద్రవ్యాన్ని వివిధ కరెన్సీలలో దాచుకుంటారు. ఆ విధంగా కొంత యూరోల రూపంలో దాచినది ఉంది. యూరో విలువ కూడా డాలర్ తో పోల్చినప్పుడు తగ్గింది. ఆ విధంగా కూడా మన విదేశీ కరెన్సీ నిల్వల విలువ డాలర్‌తో పోల్చి నప్పుడు తగ్గింది. రూపాయి విలువ పడిపోకుండా నిలబెట్టడానికి ఆర్‌బిఐ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయినా కూడా రూపాయి విలువ పడిపోతోంది. రూపాయి విలువ పడిపోవడం అనేది సామాన్యులకు భారంగా మారింది. దేశీయంగా కఠినచర్యలు తీసుకుంటే ఈ దుస్థితిరాదు. రూపాయి విలువ పడిపోవడం కారణంగా పెట్రో దిగుమతులకు ఎక్కువ మొత్తం చెల్లించాల్సి వస్తుంది. దాని వలన పెట్రోలు డీజిల, వంటగ్యాస్ ధరలు మరింత పెరుగుతున్నాయి. అది ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. ఈ ద్రవ్యోల్బణం విదేశీ మార్కెట్‌లో రూపాయి విలువ మరింత పడిపోడానికి దారి తీస్తుంది. ఆ విధంగా ద్రవ్యోల్బణం కారణంగా రూపాయి విలువ పతనం అన్న చక్ర భ్రమణం సాగుతోంది. రూపాయి విలువ పడిపోవడం కారణంగా మన దిగుమతులు మరింత ప్రియం అవుతున్నాయి. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడమనే ప్రహసనం చివరికు ప్రజల కొనుగోలు శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. విదేశీ విద్య మరింత భారం అవుతోంది. విదేశీ ప్రయాణాలు కూడా భారంగా మారుతున్నాయి.
మొత్తంగా రూపాయి విలువ పడిపోవడం అనేది ప్రజల మీద మరింత పెద్ద దాడిగా పరిణమిస్తుంది. ఒకవేళ ఏదైనా తాత్కాలిక పరిణామం కారణంగా రూపాయి విలువ పడిపోతే, తిరిగి కొద్దికాలంలోనే మళ్ళీ కోలుకుని పెరిగే అవకాశం ఉంటుంది. అయితే, ప్రస్తుతం రూపాయి విలువ పతనానికి కారణాలు వ్యవస్థీకృతమైనవిగా భావించాలి. విదేశీ చెల్లింపుల లోటు పెరిగిపోడానికి కారణం విదేశీ వ్యాపారంలో ఎగుమతులకన్నా దిగుమతుల విలువ ఎక్కువగా ఉండడం అని గుర్తించాలి. మన ఎగుమతులు పెరుగుతున్న వేగంతో పోల్చినప్పుడు దిగుమ మరోవైపు దిగుతులు ఇంకా వేగంగా పెరిగి పోతున్నాయి. అయితే దీనిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం తప్ప రూపాయి బలోపేతనాకి తీసుకుంటున్న చర్యలు కానరావడం లేదు.
గత ఆర్థిక సంవత్సరం 2024-25 జనవరి- మార్చి త్రైమాసికంలో భారత జీడీపీ వృద్ధి 6.9 శాతంగా నమోదు కావొచ్చని ఇక్రా అంచనా వేసింది. 2024-25 మొత్తం మీద వృద్ధి 6.3 శాతంగా ఉండనుందని పేర్కొంది. ఫిబ్రవరిలో జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) అంచనా వేసిన 6.5 శాతం కంటే ఇది తక్కువ. జూన్, సెప్టెంబరు, డిసెంబరు త్రైమాసికాల్లో వృద్ధి వరుసగా 6.5 శాతం, 5.6 శాతం, 6.2 శాతంగా నమోదైంది. 2024-25లో ఎన్ఎస్ఓ వృద్ధి అంచనా 6.5 శాతాన్ని అందుకోవాలంటే, నాలుగో త్రైమాసికంలో 7.6 శాతం వృద్ధిని సాధించాల్సి ఉంది. మే 30న 2024-25 నాలుగో త్రైమాసికంతో పాటు- పూర్తి ఆర్థిక సంవత్సరానికి జీడీపీ గణాంకాలను ఎన్ఎస్ఓ ప్రకటించనుంది. గత ఆర్థిక సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాల్లో వృద్ధి గణాంకాల్లో సవరింపులు ఉంటే తప్పా, వృద్ధి 6.3 శాతానికి పడిపోనుంది. 2023-24లో జీడీపీ వృద్ధి 9.2 శాతంగా నమోదైంది. నాలుగో త్రైమాసికంలో ప్రైవేట్ వినియోగం, పెట్టు-బడుల ధోరణులు సరిగ్గా లేవని, టారిఫ్ సంబంధిత అనిశ్చితులు ఇందుకు తోడయ్యాయని ఆర్థికవేత్తలు తెలిపారు.

# తిరువూరు నగర పంచాయతీ వ్యవహారం

విజయవాడ: తిరువూరు నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. కోరం లేకపోవడం అధికారులు ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ఆర్డీవో కే.మాధురి ప్రకటించారు. సమావేశానికి మొత్తం 11 మంది కోరం ఉండాల్సి ఉండగా.. కేవలం ఎనిమిది మంది సభ్యులు హాజరయ్యారు. దీంతో ఎన్నికను వాయిదా వేశారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు తదుపరి ఛైర్మన్ ఎన్నిక జరుగుతుందని ఆర్డీవో వెల్లడించారు. మంగళవారంఉదయం ఎనిమిది మంది కౌన్సిలర్లు, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్.. తిరువూరు నగర పంచయతీ కార్యాలయానికి చేరుకున్నారు. అయితే సమావేశానికి మొత్తం 11 మంది కోరం ఉంటే సభ నిర్వహణ జరుగుతుంది. కానీ కేవలం ఎనిమిది మంది సభ్యులు మాత్రమే హాజరుకావడంతో ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు- ఆర్డీవో ప్రకటించారు. నగర పంచాయతీ ఎన్నికల కోసం పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు- చేశారు. తిరువూరు పట్టణంలో గత రెండు రోజులుగా ఈ ఎన్నిక ఉత్కంఠకు దారి తీసింది. ఈ ఎన్నికను ఇటు టీడీపీ, అటు వైసీపీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు- చేశారు. ఎన్నిక జరిగే ప్రాంగణానికి ఎవరినీ అనుమతించలేదు. కేవలం సభ్యులను మాత్రమే అనుమతించారు. సోమవారం వైసీపీకి చెందిన ముఖ్య నేతలు ఎన్నిక జరిగే ప్రాంతానికి వచ్చి హడావుడి చేసిన విషయం తెలిసిందే. వారంతా కూడా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అయితే అధికారులు వారికి తొలగ్గకుండా నిబంధన ప్రకారం ముందుకు వెళ్లారు. పలువురు సభ్యులను రానీయకుండా వైసీపీ అడ్డుకుంటోందని... వారందరిని కూడా వైసీపీకి చెందిన కీలక నేతలు ఎక్కడో తీసుకెళ్లి దాచిపెట్టారని టీడీపీ సభ్యులు చెబుతున్నారు. కాగా.. తిరువూరు నగర పంచాయతీ 13వ వార్డు కౌన్సిలర్ ఇనపనూరి చిన్నారిని ఐదు రోజులు క్రితం తిరువూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామిదాస్ కారులో తీసుకుని వెళ్లారని చిన్నారి తండ్రి, కొడుకు ఆందోళనకు దిగారు. తమ కూతురిని అప్పచెప్పాలని టీ-డీపీ నాయకులతో కలిసి నల్లగట్ల స్వామిదాస్ ఇంటికి చేరుకున్నారు. ఈ క్రమంలో స్వామి దాసు ఇంటి ముందు వైసీపీ నాయకులకు, టీ-డీపీ నాయకులకు మధ్య వాగ్వాదం చోటు- చేసుకుంది. వెంటనే రంగ ప్రవేశం చేసిన పోలీసులు.. ఎటు-వంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఇరువర్గాలకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కడప జడ్పీ చైర్మన్ రామ గోవింద్ రెడ్డి

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం ) ఉదయం ప్రతినిధి**



కడప ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ రామ గోవిందరెడ్డి మంగళవారం ఉదయం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు ఆయనకు తిరుమల అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దృశ్యాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా మైదుకూరు ఉదయం ప్రతినిధితో జిల్లా పరిషత్ చైర్మన్ రామ గోవిందరెడ్డి ముచుటిస్తూ ఏడుకొండల వెంకన్న దర్శనం అద్భుతంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు ఆంధ్ర రాష్ట్ర ప్రజలతో పాటు దేశమంతా ప్రజలు సుభిక్షంగా కలిసి ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో కళకళలాడాలని స్వామిని కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు అలాగే జిల్లా పరిషత్ ద్వారా జిల్లాలోని అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో చూసి ఆయా ప్రాంతాలను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు అలాగే తన సొంత మండలం తనను జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులుగా గెలిపించిన బ్రహ్మంగారిమఠం మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన పేర్కొన్నారు తాను పుట్టిన స్వగ్రామం జౌకుపల్లి అని మా గ్రామానికి కూతవేటి దూరములో బ్రహ్మంగారి ప్రియ శిష్యుడైన సిద్ధగురు స్వాముల మఠం ఉన్నదని మండలంలోని ఈ రెండు ప్రాంతాలను అన్ని విదాల అభివృద్ధి జరగేలా చూస్తానని ఆయన ఆకాంక్షించారు తిరుమల స్వామి వారి దర్శనానికి తన ఆత్మీయ సభ్యులతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి దర్శనానికి వెళ్లానని ఆయన పేర్కొన్నారు

## ఋణ సదుపాయం కూడా పొందవచ్చును.

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



ఈ రోజు చాగలమర్రి మండలంలోని కదిరిపురం, కొలుములపేట మరియు మద్దూరు గ్రామాలలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజి గారి ఆధ్వర్యంలో కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ.ఒ గారు కౌలు కార్డుల యొక్క ఆవశ్యకత మరియు వాటిని పొందడం వలన ప్రభుత్వం నుండి లభించే పథకాల గురించి వివరించారు. కౌలు కార్డుల పొందిన రైతులు సాగు చేస్తున్న పంటలకు ఏవైన ప్రకృతి వైపరిత్యాలు జరిగినప్పుడు పంట నష్ట పరిహారం, పంటల భీమా, బ్యాంకు ద్వార ఋణ సదుపాయం కూడా పొందవచ్చును.అదే విధంగా భూమి లేని కౌలుదారులకు అన్నదతా సుఖీభవా- పి.ఎం.కిసాన్ పథకం కూడా పొందే అవకాశం ఉన్నది అని తెలిపారు. కౌలు కార్డుల కొరకు కౌలు రైతు ఆధార్, భూ యజమాని ఆధార్, పొలం పాస్ పుస్తకం తీసుకుని వి.ఆర్.ఒ ద్వార దరఖాస్తు చేసుకొని పొందవచ్చును. కౌలు కార్డు కాల వ్యవధి 11 నెలలు మాత్రమే కనుక భూ యజమానులకు ఎటువంటి సందేహాలు, అపోహలు అవసరం లేదని తెలియపరుస్తున్నము. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.ఇట్లుమండల వ్యవసాయ అధికారిచాగలమర్రి.

## భూ భారతి అమలు చేయడం కోసం జూన్ 2 అన్ని గ్రామాల్లో ఉన్న

**సమస్యలు పరిష్కారం చేయడం కోసం ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి:**

**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఆగస్టు 15 లోపు వీలైనంత వరకు జటిలమైన శాశ్వత సమస్యలను పరిష్కారం చేయడానికి భూ భారతి చట్టం ఉపయోగపడుతుంది.

6 వేల మంది లైసెన్స్ సర్వేయర్లను ఈనెల 27 వ తేదీ ఫైనల్ చేస్తాం3 నెలల వారికి శిక్షణ ఇచ్చి ప్రతి మండలానికి 8 మంది తగ్గకుండా సర్వేయర్లను ఏర్పాటు చేస్తాం.మొదటి దశ ఇందిరమ్మ ఇళ్లు 4 లక్షల 50 వేలు ఇప్పటికే ప్రకటించాం ఈ నెలాఖరులోపు లబ్ధిదారులను ప్రకటిస్తాం.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 9872 మంది చెంచు కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వనున్నాము ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడంతో అదనంగా అక్కడే ఉండే గిరిజనుల సంఖ్యను బట్టి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుంది.

## రేపు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, CMRF చెక్కుల పంపిణీ.

**ఉదయం న్యూస్ వనపర్తి**



పాల్గొననున్న వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి రేపు అనగా 21వ తేదీ బుధవారం రోజు ఉదయం 9:30 గంటలకు వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, CMRF లబ్ధిదారులకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి చెక్కుల పంపిణీ చేయనున్నారు.కావున ఇట్టి కార్యక్రమానికి వనపర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల, గ్రామాలకు చెందిన లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పెద్దలు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ గారు, DCCB జిల్లా అధ్యక్షులు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి , జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ , పెబ్బేర్ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదని రెడ్డి , pcc సభ్యులు శంకర్ ప్రసాద్ ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, NSUI సంఘం నాయకులు, SC, ST, BC, మైనార్టీ సంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి.

## కేంద్ర అనాలోచిత విధానాలతో కార్మికులకు కష్టాలే పలు కార్మిక సంఘాల నాయకులు వెల్లడి

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మే 20**



: కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్లకు లాభాలు చేకూర్చే లేబర్ కోర్స్ వెంటనే రద్దు చేయాలని కార్మి పిడుగురాళ్ల పట్టణంలో బ్యాంక్ సెంటర్ నుండి కార్మిక, కర్షక సంఘాల ఆధ్వర్యంలో నల్ల కండువులు ధరించి నిరసన ప్రదర్శన హైలాండ్ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత లేబర్ కోడ్స్ అమలు చేయడానికి దూకుడుగా వ్యవహరిస్తుందని ,తామస్తే మంచి రోజులు వస్తాయని చెప్పి ఆచరణలో రైతులకు, కార్మికులకు కష్టాలు తెచ్చే రోజులు తీసుకొచ్చిందని వారి విమర్శించారు .బ్రిటిష్ కాలం నుంచి పోరాట సాధించుకున్నా కార్మిక చట్టాలను రద్దుచేసి, పనిగంటలు పెంచి ,ఇతర సౌకర్యాలను రద్దు చేసే విధానాలను తీసుకోవడం కార్మిక హక్కులను కాలరాయటమేనని వారు విమర్శించారు. ఢిల్లీలో రైతాంగం పోరాడి నల్ల చట్టాలను రద్దు చేసుకున్నారని ఆ సందర్భంగా రైతులకు క్షమాపణ చెప్పిన మోడీ నేడు దొడ్డిదారిన మర్ల అవే విధానాన్ని అమలు చేయడం వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయటమేనని, కావున భవిష్యత్తులో వ్యవసాయ రంగంలో స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని ,కార్మిక చట్టాలు పగలబడిందిగా అమలు చేయాలని ,కేంద్ర ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని దినాలు పెంచి ,పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఈ పథకాన్ని పట్టణ ప్రాంతానికి విస్తరించాలని తదితర డిమాండ్లు సాధన కోసం భవిష్యత్తులో కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున పోరాటాలు చేయడం తప్పదని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు, ఏ ఎఫ్ టి యు న్యూ నాయకులు కొండారెడ్డి చెన్నయ్య, సి టి యు నాయకులు ఓర్చు కృష్ణ , రైత సంఘం కౌలు రైతుసంఘం, రైతు ,కూలి సంఘం నాయకులు స్వామి ,దీకొండ వెంకటేశ్వర్లు ,షేక్ బాబు, వెంకయ్య ,నాగేశ్వరరావు ,సైదా వలి ,కృష్ణ ,గుంటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ చంద్ర హీరోగా నూతన చిత్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న యాక్టర్ బాబా కల్లూరి , వల్లంకొండు సాయి సుదర్శన్ రావు.



**ఉదయం న్యూస్ చాగలమర్రి**

చాగలమర్రి, విక్రాంత్ ఫిల్మ్ క్రియేషన్స్ బ్యానర్‌పై నవీన్ చంద్ర హీరోగా రానున్న 'కరాలి' మూవీ పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం అయింది.ఈ చిత్రం రామానాయుడు స్టూడియోలో చిత్రం ముహూర్తపు ప్రారంభోత్సవంలో సినీ యాక్టర్ బాబా కల్లూరి , జూనియర్ యాక్టర్ వల్లంకొండు సాయి సుదర్శన్ రావు పాల్గొన్నారు.శ్రీమతి మందలపు ప్రవల్లిక సమర్పణలో విక్రాంత్ ఫిల్మ్ క్రియేషన్స్ బ్యానర్ మీద నవీన్ చంద్ర, రాశీ సింగ్, కాజల్ చౌదరి హీరో హీరోయిన్లుగా మందలపు శివకృష్ణ నిర్మిస్తున్న తొలి చిత్రం 'కరాలి'. ఈ మూవీకి రాకేష్ పొట్టా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ఆదివారంనాడు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత సాహు గారపాటి, రాజా రవీంద్ర వంటి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చిత్ర యూనిట్‌కు సాహు గారపాటి స్క్రిప్ట్‌ను అందజేశారు. ముహూర్తపు సన్నివేశానికి సాహు గారపాటి క్లాప్ కొట్టగా, శ్రీహర్షిణి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ అధినేత గోరంట్ల రవికుమార్, యాస్పైర్ స్పేసెస్ మేనేజింగ్ డైరెక్టర్ తుమాటి నరసింహా రెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో

వెర్సటైల్ స్టార్ నవీన్ చంద్ర మాట్లాడుతూ... 'కొత్త వారు కొత్త పాయింట్‌తో వచ్చినప్పుడు సినిమాలు నిర్మించేందుకు శివ గారి లాంటి ధైర్యం ఉన్న వాళ్లు ముందుకు రావాలి. 'కరాలి' అనే టైటిల్ ఎంత కొత్తగా, డిఫరెంట్‌గా ఉందో సినిమా కూడా అంతే కొత్తగా ఉంటుంది. ఇంత వరకు నేను చేయని ఓ డిఫరెంట్ యాక్షన్ డ్రామా. కాజల్ చౌదరి నటించిన 'అనగనగా' ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటోంది. మా సినిమాకు మంచి టీం దొరికింది. ఇంత వరకు నన్ను ఆడియెన్స్, మీడియా ఎంకరేజ్ చేస్తూనే వచ్చింది. ఈ మూవీని ఆడియెన్స్ అంతా ఎంజాయ్ చేసేలా రూపొందిస్తున్నామ'ని అన్నారు.చిత్ర నిర్మాత మందలపు శివకృష్ణ మాట్లాడుతూ... నేను కేంద్ర ప్రభుత్వ మాజీ ఉద్యోగిని. అక్కడ వీఆర్ఎస్ తీసుకుని సినిమాల మీద ప్యాషన్‌తో ఇంత వరకు కూడబెట్టుకున్న డబ్బులతో ఇక్కడకు వచ్చాను. నాకున్న ప్యాషన్‌తోనే ప్రొడక్షన్ స్టార్ట్ చేశాను. ఆ టైంలోనే రాకేష్ పొట్ట గారు కథను చెప్పారు. నాకు ఆ కథ చాలా నచ్చింది. క్వాలిటీలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మిస్తాం. కొత్త యాక్షన్ మూవీని అందరి ముందుకు తీసుకు వస్తాం. నాకు ఇది ఫస్ట్ మూవీ అయినా సరే నా మీద నమ్మకంతో ముందుకు వచ్చి నవీన్ చంద్ర గారికి థాంక్స్' అని అన్నారు.

చిత్ర దర్శకుడు రాకేష్ పొట్టా మాట్లాడుతూ.... 'నవీన్ సర్‌తో పని చేయడం ఆనందంగా ఉంది. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన ఆయనకు థాంక్స్. నేను చెప్పిన స్క్రిప్ట్ నచ్చడంతో నిర్మించేందుకు వచ్చిన శివ గారికి థాంక్స్. ఈ సినిమా పెద్ద హిట్ అవుతుందని మేం చాలా నమ్మకంగా ఉన్నాం' అని అన్నారు.

హీరోయిన్ కాజల్ చౌదరి మాట్లాడుతూ.... 'ఈ ప్రాజెక్ట్ అద్భుతంగా ఉండబోతోంది. నాకు స్క్రిప్ట్ చాలా నాకు నచ్చింది. నవీన్ చంద్ర గారి సినిమాలు, ఆయన ఎంచుకునే కథలు ఎలా ఉంటాయో చెప్పాల్సిన పని లేదు. మళ్లీ ఈ మూవీతో మంచి కథతో మీ అందరి ముందుకు రాబోతోన్నాం. నాకు అవకాశం ఇచ్చిన శివ గారికి, రాకేష్ గారికి థాంక్స్' అని అన్నారు.

కెమెరామెన్ అపూర్వ అనిల్ శాలిగ్రామ్ మాట్లాడుతూ 'నవీన్ సర్‌తో రెండో సారి పని చేస్తున్నాను. ఇంతకు ముందు అమ్ము, సినిమా బండికి పని చేశాను. మళ్లీ నవీన్ చంద్ర గారితో పని చేయడం ఆనందంగ ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాక్టర్ బాబా కల్లూరి , జూనియర్ యాక్టర్ వల్లంకొండు సాయి సుదర్శన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఈ చిత్రానికి నటీనటులు : నవీన్ చంద్ర, రాశి సింగ్ , గరుడ రాముడు, రాజా రవీంద్ర , వెంకటేష్ ముమ్మిడి తదితరులు....

ఈ చిత్రానికి సాంకేతిక నిపుణులు ఎవరెవరు అంటే
బ్యానర్ : విక్రాంత్ ఫిల్మ్ క్రియేషన్స్
నిర్మాత : మందళపు శివకృష్ణ
దర్శకుడు : రాకేష్ పొట్టా
సినిమాటోగ్రఫీ : అపూర్వ అనిల్ శాలిగ్రామ్
సంగీతం : వికాస్ బడిసా
ఆర్ట్ డైరెక్టర్ : సుప్రియ బట్టెపాటి
ఎడిటర్ : మాధవ్ కుమార్ గుళ్లపల్లి
పీఆర్.ఒ : మోహన్ తుమ్మల, చంద్ర వట్టికూటి

# అరకులోయలో మినీ మహానాడు విజయవంతం.

**(అరకులోయ ఉదయం న్యూస్).**



తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం స్థాయి మినీ మహానాడు కార్యక్రమం అరకు నియోజకవర్గం ఇన్చార్జి సియ్యారి దొన్ను దొర నేతృత్వంలో అరకులోయలోని హరిత రిసార్ట్స్ వద్ద మంగళవారం మినీ మహానాడు వేడుకలు పండుగ వాతావరణం లో నిర్వహించారు.అరకులోయ పట్టణమంతా పసుపు మయమైంది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అరకు పార్లమెంట్ పరిశీలకులు హర్షవర్ధన్ , నియోజకవర్గం అబ్జర్వర్ సబ్బవరం గణేష్,వారితోపాటు రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్ర పటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ పెట్టిన అనతీ కాలంలో నే స్వర్గీయ నందమూరి తారక రామారావు ఘన విజయం సాధించి ముఖ్యమంత్రి అయి చరిత్ర సృష్టించారనిరన్నారు.ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో కిలో బియ్యం రెండు రూపాయలకు అందించిన ఘనత తెలుగు దేశం పార్టీ దేనని పేద ప్రజల ఆకలి తీర్చిన మహానుభావుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు.అన్న నందమూరి తారక రామారావు తెలుగు జాతి ప్రజల ఆత్మగౌరవ పరిరక్షణకు , పేదలకు కూడు గూడు , గుడ్డ , కల్పించాలనే ధృడ సంకల్పం తో టీడీపీ ని స్థాపించారన్నారు.సంక్షేమ పథకాల్ని పునాది వేసింది అన్న నందమూరి తారక రామారావు అని గుర్తు చేశారు.తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , జాతీయ కార్యదర్శి మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో పార్టీ పటిష్టం కోసం నిరంతరం కృషి చేస్తునే ఉంటానన్నారు.అన్న ఎన్టీఆర్ తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ భాధ్యతలు స్వీకరించి పార్టీ ను మరింతగా బలోపేతం చేస్తూ రాష్ట్రాన్న ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తున్నారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి అడుగు జాడల్లో యువ నాయకుడు ఐటి శాఖ మంత్రి లోకేష్ యువతకు ప్రాధాన్యత భరోసా నిస్తు సాంకేతిక రంగాన్ని అభివృద్ధి దిశ నిర్దేశం చేస్తు ముందుకు వెళ్తున్నారని రాష్ట భవిష్యత్తు కోసం పాదయాత్ర లు చేసి ప్రజల సమస్యల్ని తెలుసుకున్నారని చెప్పారు.అరకు అభివృద్ధి , గిరిజన ప్రాంతంలో గిరిజన యువతకు ఎటువంటి ఉపాధి అవకాశాలు లేవని ఆయన దృష్టి కు తీసుకెళ్లాగా సానుకూలంగా స్పందించి అరకు అభివృద్ధికి ప్రత్యేక కృషి తోడ్పాటు అందించి డోలి మోత అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు.అలాగే మంచినీటి కొరత లేకుండా చూస్తామని రణజిల్లెడ ,లో మినీ రిజర్వాయర్ ఏర్పాటు చేస్తామని చెప్పారన్నారు.యువ నాయకత్వాన్ని యువనేత మంత్రి లోకేష్ కోరుతున్నారని కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడుతున్నారని చిన్న చిన్న సమస్యలు విభేదాలు , గ్రూప్ రాజకీయ లను పక్కన పెట్టి అరకు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టి గా పని చేయాలని ఆయన కోరారు.చంద్రబాబు నాయుడు విజన్ ఈ రాష్ట్రానికి ఎంతో దోహదం పడిందని ఈ రాష్ట్రం లోనే కాదు ఇతర దేశాల్లో మన తెలుగు వాళ్లు ఉద్యోగాలు , అభివృద్ధి చెందుతున్నారంటే దానికి కారణం చంద్రబాబు నాయుడని అరకు కాఫీ ను ప్రమోట్ చేసి అరకు ను ప్రపంచం మొత్తం చూస్తుందని అన్నారు.భవిష్యత్తులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , యువనేత ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ద్వారా నే అరకు మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమం లో ఆరు మండలాల మండల పార్టీ అధ్యక్షులు , సర్పంచ్ లు , మాజీ సర్పంచ్ లు ,ఎంపిటీసిలు ,మాజీ ఎంపిటిసిలు , మాజీ ఎంపిపిలు,సినియర్ నాయకులు, పార్టీ శ్రేణులు , కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

## వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమావేశం జయప్రదం చేయండిఎమ్మెల్యే తోడిమేగా రెడ్డి

**ఉదయం న్యూస్ వనపర్తి.**



విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేద్దాం.వనపర్తి MLA తూడి మేఘారెడ్డి రేపు అనగా 21/05/25 బుధవారం రోజు మధ్యాహ్నం 2 గంటలకు వనపర్తి పట్టణంలోని కళ్యాణ్ సాయి గార్డెన్స్ లో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విస్తృత సాయి సమావేశాన్ని విజయవంతం చేద్దామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు

కాంగ్రెస్ పార్టీ దశా, దిశా నిర్దేశానుసారం సంస్థాగతంగా చేపట్టేటువంటి ఇట్టి సమావేశానికి TPCCపర్యవేక్షకులు సతీష్ , సంజీవ్ ముదిరాజ్ హాజరవ్వనున్నారు.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి ,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పాల్గొననున్నారులిబికావున ఈ సమావేశానికి వనపర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల, గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పెద్దలు, నాయకులు, కార్యకర్తలతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ , వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ DCCB జిల్లా అధ్యక్షులు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ , పెబ్బేర్ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదని రెడ్డి pcc సభ్యులు శంకర్ ప్రసాద్ ,ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, NSUI సంఘం నాయకులు, SC, ST, BC, మైనార్టీ సంఘాల నాయకులు, రైతు సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి.

## విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దళ్ సిరివెళ్ల ప్రఖండ ఆధ్వర్యంలో శ్రీరామ సేన సాకారంతో వీర హనుమాన్ శోభాయాత్ర

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సిరివెళ్ల(నంది పత్రిక)సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో వీర హనుమాన్ పుట్టినరోజు సందర్భంగా శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుం దని అందులో భాగంగా 22-5-2025 అనగా గురువారం సాయంత్రం నాలుగు గంటలకు విశ్వహిందూ పరిషత్ సిరివెళ్ల ప్రకండ, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో శ్రీరామసేన సహకారంతో ఎర్రగుంట్ల గ్రామంలో సిరివెళ్ల మరియు రుద్రవరం మండలంలోని అన్ని గ్రామాల నుండి తాళాల భజన, బృందాల వారి భజన, మరియు మందలూరు గ్రామం వారిచే కోలాట కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమం రామాలయం నుండి ప్రారంభమవుతుందని మరియు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీశ్రీశ్రీ అభినవ శంకరానంద స్వామీజీ శివరామ ఆశ్రమం చాగలమరి హాజరవుతున్నారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా సిరివెళ్ల మరియు రుద్రవరం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వీర హనుమాన్ శోభాయాత్రలో హిందూ బంధువులందరూ వేలాదిగా పాల్గొని వీర హనుమాన్ కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ వైవి రామయ్య, నడిపి సుబ్బారెడ్డి, నాగమల్లేశ్వర రెడ్డి, బజరంగ్దళ్ రాజశేఖర్ రెడ్డి, నాగిరెడ్డి, దామోదర్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

## ముక్కంటి సేవలో సినీ నటి అషు రెడ్డి

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి మే 20**



శివయ్య దర్శనం మనస్సు కు ఎంతో ప్రశాంతతను ఇస్తుందని సినీ నటి అషు రెడ్డి తెలిపారు. ఆమె మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని గురుదక్షిణామూర్తి వద్ద వేద పండితులచే ఆశీర్వచనం తీసుకున్నారు. అషు రెడ్డి కు అభిమానులు స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం అషు రెడ్డి మీడియాతో మాట్లాడుతూ శివయ్య ఆశీస్సులతోనే పలు సినిమాల్లో నటించే అవకాశాలు వస్తున్నాయన్నారు.ప్రస్తుతం హిందీ సినిమాలో నటిస్తున్నాని తెలిపారు. శివపార్వతుల దీవెనల కోసం శ్రీకాళహస్తీశ్వరాలయం కు వచ్చినట్లు వివరించారు

# రాజ్ భవన్‌లో దొంగలు పడ్డారు.?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



నిత్యం కట్టు దిట్టమైన భద్రతలో ఉండే రాజ్ భవన్ లోనే చేతివాటం చూపించాడు ఓ జాదు గాడు, హైదరాబాద్ నడి ఒడ్డున గల తెలంగాణ అధికారిక నివాసం రాజ్ భవన్ లో కొద్ది రోజుల క్రితం ఈ దొంగతనం జరిగినట్టు తెలుస్తుంది, ఇప్పుడు ఈ ఘటన రాష్ట్రంలో సంచలనం చోటుచేసుకుంది.గవర్నర్ అధికార నివాసం లోకి దర్జాగా వెళ్లిన ఓ వ్యక్తి, మొదటి అంతస్తులో ఉన్న కంప్యూటర్ రూమ్ లోకి చొరబడి నాలుగు హార్డ్ డిస్కులు ఎత్తుకెళ్లాడు.ఈ నెల 13న ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. రాజ్‌భవన్ లోని సుధర్మ భవన్‌లో కొన్ని కంప్యూటర్ల నుంచి నాలుగు హార్డ్ డిస్కులు కనిపించకుండా పోయిన విషయాన్ని అధికారులు ఆలస్యంగా గుర్తించారు.

దీనిపై వారు వెంటనే పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజ్‌భవన్ వంటి అత్యంత భద్రత ఉండే ప్రదేశంలో ఈ తరహా ఘటన జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఫిర్యాదు అందుకున్న పంజాగుట్ట పోలీసులు వెంటనే రంగంలోకి దిగి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

ప్రాథమిక విచారణలో భాగంగా ఈ చోరీకి పాల్పడింది,రాజ్‌భవన్‌లో ఔట్సోర్సింగ్ పద్ధతిలో కంప్యూటర్ హార్డ్వేర్ ఇంజనీర్ గా పనిచేసే శ్రీనివాస్ గా పోలీసులు గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించినట్లు తెలిసింది.

అనంతరం శ్రీనివాస్‌ను అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ హార్డ్ డిస్కులలో ఏ విధమైన సమాచారం ఉందనే విష యంపై స్పష్టత రావాల్సి ఉంది.

# మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని యువత విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ కరీంనగర్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు.

విద్యార్థులు డ్రగ్స్ బారిన పడిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో మాధకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రగ్స్ నిర్ధారణ కిట్లను తెప్పించాలని సూచించారు.

ఈ సందర్భంగా

ఎక్సైజ్ అధికారులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకున్న చర్యలను గురించి వివరించారు. 252 డ్రగ్స్ అవగాహన కార్యక్రమాల ద్వారా 20 వేల 912 మందికి అవగాహన కల్పించామని అన్నారు. 2022 నుండి ఇప్పటివరకు 122 కేసులు నమోదు చేశామని, 115 మందిని బైండోవర్ చేసామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, ఏసిపి మాధవి, డి.డబ్ల్యు.ఓ సరస్వతి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, సిఐలు రాము, బాబా, పుల్లయ్య పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో అడ్వాన్స్ సప్లమెంటరీ ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ 22-05-2025 నుండి 29-05-2025 వరకు అడ్వాన్స్ సప్లమెంటరీ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సిద్దిపేట్ జిల్లాలో వున్న 27 పరీక్ష కేంద్రల వద్ద 163 బిఎన్ ఎస్ ఎస్ - 2023 సెక్షన్ విదించనైనది, 22-05-2025 నుండి 29-05-2025 వరకు ఉదయం 700 నుండి సాయంత్రం 7:00 వరకు అమల్లో ఉంటుంది. మరియు పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టు దిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, మరియు పోలీస్ స్టేషన్ లో నుండి పరిక్ష పత్రం పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పని సరిగా ఎస్కార్ట్ వుండాలని, పరిక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కమిషనర్ సూచించారు.

# కాశింత వర్షం వస్తే ఆ రోడ్లు బురదమయమే

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



రెండు రోజుల క్రితం కురిసిన కాసింత వర్షానికి పురపాలక పట్టణమైన మైదుకూరులో చాలా రోడ్లు బురద బురదమయమై పాదచారులు సైతం నడవలేని స్థితికి ఆ రోడ్లు తయారై నాయి పట్టణంలోని పదో వార్డు కు చెందిన ఆ రోడ్డు దుస్థితి మరి అత్వాన్నంగా తయారైందని ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పాలకులు మారుతున్నారు కానీ ఈ రోడ్డును మాత్రం బాగు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ నాయకులకు అనేకసార్లు ఈ రోడ్డు విషయం తెలియజేసిన తమకేమాత్రం పట్టనట్లు చూస్తాం చేస్తాం అని చెబుతున్నారు తప్ప ఈ రోడ్డు గురించి పట్టించుకున్న పాపాన పోలేదని పదవ వార్డ్ లో నివసిస్తున్న ప్రజలు తెలియజేస్తున్నారు పదో వార్డు నుంచి పాతూరు తదితర గ్రామాలకు వెళ్లాలంటే ఈ దారి వెంటే వెళ్లాల్సి ఉంది నిత్యము అనేక వాహనాలు వస్తూ పోతుంటాయి అయితే చిన్నపాటి వర్షం వచ్చిన రోడ్లు నిండా నీరు నిలవడంతో పాటు గుంతల మయంగా మారిపోతుందని వాహనాల రాకపోకల వల్ల గుంతల్లో ఉన్న మురికి నీరు కూడా తమ ఇళ్లల్లో సైతం చిపడుతోందని ఆ వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మోటర్ బైక్లు సైకిలలో వర్షం వచ్చినప్పుడు వెళ్లాలంటే ఈ రోడ్లు వెంట నిత్యం ఎవరో ఒకరు కింద పడిపోతుంటారని అనేక ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని పదవ వార్డు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా పాలకపక్ష పార్టీ నాయకులు స్పందించి ఈ రోడ్డును బాగు చేసి కారు రోడ్డుగా గాని సిమెంట్ రోడ్ అయినా వేయాలని పదో వార్డు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# హరీష్ రావు ఇంటికి చిన్న జీయర్ స్వామి:

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో చిన్న జీయర్ స్వామి వారి పాద పూజ కార్యక్రమంచిన్న జీయర్ స్వామి కి పాద పూజ చేసిన హరీష్ రావు శ్రీనిత దంపతులు.హరీష్ రావు దంపతులకు, మరియు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆశీస్సులు ఇచ్చిన చిన్న జీయర్ స్వామి వారు.

# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

## అనాధ శరణాలయంలో అన్నదాన కార్యక్రమం

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం ) ఉదయం ప్రతినిధి




సినీ నటుడు నందమూరి తారక మారావు జూనియర్ ఎన్టీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కడప జిల్లా బ్రహ్మం గారిమఠం మండలం నంది పల్లె గ్రామ కూడలిలో నందిపల్లె యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు అనంతరం షాలోమ్ అనాధ పిల్లల శరణాలయానికి వెళ్లి అక్కడున్న పిల్లలందరికీ అన్నదాన కార్యక్రమాలు చేశారు ఈ సందర్భంగా నంది పుల్ల గ్రామం యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని రాబోయే రోజులలో మంచి సినిమాలు చూసి ప్రజలలో మరింత క్రేజ్ పెంచాలని వారి సందర్భంగా పిలుపునిచ్చారు

# గ్రామాలలో పారిశుద్ధ్యం పెంపొందించాలి

రాయచోటి, మే 20: (ఉదయం ప్రతినిధి)



అన్నమయ్య జిల్లాలో గ్రామాలలో మున్సిపల్ వార్డులలో పారిశుద్ధ్యన్ని పెంపొందించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పేర్కొన్నారు.రాజంపేట ప్రధాన బస్టాండ్ నందు పారిశుధ్య నిర్వహణ మౌలిక వసతులు మెరుగుకు వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశించారు. మంగళవారం రాజంపేట ఆర్టీసీ బస్టాండ్ ను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించిన జిల్లా కలెక్టర్‌లి ఈ సందర్భంగా ప్రధాన బస్టాండు నందలి పరిసరాలు, పారిశుధ్యం నిర్వహణ, బస్టాండ్ లో ఉన్న మరుగుదొడ్లు, త్రాగునీటి సౌకర్యం, పార్సిల్ కార్యాలయాన్ని పరిశీలించారు.బస్టాండ్ నందు పారిశుద్ధం మరుగుదొడ్ల నిర్వహణ సరిగా లేకపోవడంపై ఆర్టీసీ ఆర్ఎం ను కారణాలు అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్ కు ఏ ఏ ప్రాంతాల బస్సులు వస్తాయి, ప్రయాణికుల ఆక్యుపెన్సి ఎంత తదితర వివరాలను కూడా ఆర్టీసీ ఆర్ఎం, డీఎంలను అడిగి తెలుసుకున్నారు.బస్టాండ్ లోపల మరియు పరిసర ప్రాంతాలలో పారిశుద్ధాన్ని పక్కాగా నిర్వహించాలని ఆర్టీసీ ఆర్ఎం మరియు మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు.బస్టాండ్ లో పారిశుధ్యం, మౌలిక వసతులు మెరుగుపరచడానికి మరియు అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు.ప్రతిరోజు చెత్త సేకరణ చేయాలి.అనంతరం రాజంపేట మండలం కూచివారిపల్లె పంచాయతీ లోని చెత్త నుండి సంపద సృష్టి తయారీ కేంద్రాన్ని కూడా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆకస్మికంగా తనిఖీ చేశారు.సదరు పంచాయతీ పరిధిలో ఎన్ని హాబిటేషన్స్, ఎన్ని కుటుంబాలు ఉన్నాయి, ఎంతమంది క్లాప్ మిత్రలు ఉన్నారు, రోజువారీ చెత్త సేకరణ చేస్తున్నారా, వారానికి ఎన్ని రోజులు చెత్త సేకరణ కు వెళ్తున్నారు, ఎన్ని వాహనాలు ఉన్నాయి, సేకరించిన చెత్త సెగ్రిగేషన్ చేస్తున్నారా లేదా అని కలెక్టర్ ప్రశ్నించగా... పంచాయతీ పరిధిలో 12 హాబిటేషన్స్, దాదాపు 3800 హౌస్ హెూల్డ్స్ ఉన్నాయని, 5 మంది క్లాప్ మిత్రలు రెండు రోజులకు ఒకసారి చెత్త సేకరణ చేస్తున్నట్లు పంచాయతీ సెక్రెటరీ కమలాదేవి కలెక్టర్కు వివరించారు. సేకరించిన చెత్తను ఎక్కడ ఉంచుతున్నారని కలెక్టర్ ప్రశ్నించగా, అక్కడికి కొద్ది దూరంలో ఉన్న డంపింగ్ యార్డ్ లో చెత్తను ఉంచి, అక్కడే సెగ్రిగేషన్ చేసుకొని తీసుకు వస్తున్నట్లు అధికారులు వివరించారు.3800 కుటుంబాలు ఉంటే ఐదు మందితో చెత్త సేకరణ ఎలా సాధ్యమవుతుందని, క్లాప్ మిత్రల సంఖ్యను పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు చెత్త సేకరణ చేయాలి. అలాగే తడిపొడి చెత్త ను విడివిడిగా సేకరించాలని, ఈ విషయమై ప్రజలలో అవగాహన పెంచాలని సూచించారు. సేకరించిన చెత్తను తప్పనిసరిగా సెగ్రిగేషన్ చేయాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా కూచువారిపల్లిలో నివసిస్తున్న కాటుకూటి వెంకట రమణయ్య (70) ఇంటికి వెళ్లి, చెత్త సేకరణ జరుగుతుందా లేదా అని, ప్రతి నెల ఒకటవ తేదీ పించను అందుతుందా, ఇంటి వద్దకే వచ్చి పింఛను ఇస్తున్నారా అన్న వివరాలను ఆరా తీశారు. వారానికి 3 రోజులు పాటు చెత్త తీసుకుని వెళ్తున్నారని, పింఛను ప్రతినెల 1వ తేదీన ఇంటికే వచ్చి ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. తడి పొడి చెత్తలను కలప కుండా విడిగా అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ నైదియాదేవి, తహసిల్దార్ పీర్ మున్ని, ఆర్టీసీ ఆర్ఎం రాము, రాజంపేట మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో కార్యాలయ ఏవో బాల మునిస్వామి, డిఎల్పిఓ, కూచివారిపల్లి సర్పంచి, వార్డు మెంబర్లు, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ నుండి ముంబై వరకు రెండు ఆర్టీసీ లహరి ఏసీ బస్సులను ప్రారంభించిన

మంత్రి పొన్నం ప్రభాకర్.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్



ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఆర్టీసీ ఆర్ఎం,ఇతర అధికారులు. అనంతరం వేములవాడ నుండి ముంబై వెళ్ళే ఏసీ బస్సులో ప్రయాణం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఇతర ముఖ్య నేతలు,అధికారులు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.ఆది శ్రీనివాస్ నెల రోజుల క్రితం ముంబయి వెళ్లి అక్కడి తెలుగు వారితో సమావేశమయ్యారుఅక్కడ నుండి బస్సు ఏర్పాటు చేస్తే బాగుంటదని నాకు చెప్పారు. ఆయనకు దృష్టికి తీసుకెళ్తే అక్కడి నుండే ఆయన ఫోన్ చేసి వేములవాడ నుండి ముంబై కి బస్సు కావాలని కోరారు.వేములవాడ చందుర్తి, రుద్రంగి, కోరుట్ల, మెట్పల్లి, వర్ని ముంబై వరకు ఈ బస్సు ప్రయాణం చేయనుంది.ముంబై కి మంగళవారం రెండు ఏసీ బస్సులను ప్రారంభం చేసుకున్నాం.ముంబై లో ఉన్న ఎక్కడ ఉన్న తెలంగాణ బిడ్డలు మా బిడ్డలే వారికి ప్రయాణం ఇబ్బంది కలగవద్దని అక్కడి ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు బస్సు ప్రారంభం చేసుకున్నాం.ముంబై లో ఉన్న తెలుగు వారందరికీ శుభాకాంక్షలుఈ బస్సు నిర్ణయాన్ని ముఖ్యమంత్రి ప్రశంసించారు.ఎక్కడెక్కడ ఇలాంటి బస్సులు అవసరమో వేయాలని ఆయన తెలిపారు.

రాబోయే కాలంలో జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్ కి ప్రతి పుణ్యక్షేత్రం నుండి బస్సులు వేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయిరేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వం లో మహిళలకు మహా లక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణం తో పాటు ఈపథకం విజయవంతం కావడానికి కష్టపడుతున్న ఆర్టీసీ డ్రైవర్ లు,కండక్టర్ కు,సిబ్బంది సంక్షేమానికి కట్టుబడుతూనే సంస్థ అభివృద్ధి దిశగా పని చేస్తున్నాం.

ఆర్టీసీ లో కొత్త నియామకాలు, కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాంప్రభుత్వం తరుపున వారి సంక్షేమానికి కృషి చేస్తున్నాంముంబై వెళ్ళే పట్టణ ప్రజలకు స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు.రవాణా శాఖ ఆధ్వర్యంలో ఆర్టీసీ సేఫ్ ముంబై బస్సు ఫెయిర్ కూడా ఫిక్స్ అయిఉంది.

# స్వాతంత్ర సమరయోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి

కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

ఉదయం, కనిగిరి - ప్రతినిధి



'స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన మహోన్నత వ్యక్తి' అని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.మంగళవారం ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 69వ వర్ధంతి సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు మరియు ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు నిరుపేద కుటుంబంలో పుట్టి,వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన ధీరోదాత్తుడు,టంగుటూరి ప్రకాశం పంతులు.ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం పంతులు ఒకడు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించాడు. ఆంధ్రకేసరి అని పేరు పొందినవాడు అని కొనియాడారు.ఆయన పదకొండోయేట తండ్రి మరణించడంతో,పిల్లలను తీసుకుని తల్లి ఒంగోలు చేరింది.ఒంగోలులో ఆమె భోజనశాల నడపవలసి వచ్చింది.ఆ రోజుల్లో ఇలాంటి వృత్తి చేసే వారిని సమాజంలో చాలా తేలికగా చూసేవారు. పూటకూళ్ళ వ్యాపారం చేసే

తల్లి సంపాదన చాలక, ప్రకాశం ధనికుల ఇళ్ళల్లో వారాలకు కుదిరాడు.పిన్న వయసులోనే ప్రకాశం నాటకాలు వేసేవాడు.తద్వారా

గాంధీజీ పిలుపుతో తన ప్లీడరు వృత్తిని వదిలి జాతీయోద్యమంలోకి ఉరికాడు.తన సర్వస్వాన్ని ప్రజాసేవకే అంకితం చేశాడు. లాయర్ గా ఎంతోమందిని జైళ్ళనుంచి బైటకు తెచ్చిన ఆయన ప్రజలకోసం తాను స్వచ్ఛందంగా జైలుశిక్షను అనుభవించాడు.గాంధీజీ ఆశయాల ప్రచారం కోసం 'స్వరాజ్య' పత్రికను స్థాపించి గాంధీజీ నిజమైన అనుచరునిగా ఆయన మెప్పును పొందాడు.

ప్రకాశం, లా టైమ్స్ అనే న్యాయవాద పత్రికకు కూడా సంపాదకత్వం వహించేవాడు. అదే సంవత్సరం కేవలం 13 నెలల తన ప్రభుత్వ కాలంలో ఆ రోజుల్లోనే14 నీటి పారుదల ప్రాజెక్టులు స్థాపించాడు.శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం స్థాపించాడు. తెలుగు వారికి ఓ హైకోర్టు స్థాపించాడు.రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా దేశంలోనే తొలిసారిగా ఖైదీలందరినీ విడుదల చేసిన మహనీయుడని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ ఐ ప్రదీప్ ఏఈలు కోటేశ్వరరావు మాధవరావు మెప్మా అధికారి కే రఘు శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్,హెల్త్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీనివాసులు మున్సిపల్ మరియు మెప్మా సిబ్బంది మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్



## 'సీబీఎన్ పాత్ వేస్ టు సక్సెస్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు




అమరావతి, ఉదయం న్యూస్, మే 20 :

'సీబీఎన్ పాత్ వేస్ టు సక్సెస్' అనే పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. సీఎం చంద్రబాబు 75 ఏళ్ల జీవిత ప్రస్థానాన్ని గురించి వివరిస్తూ ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థి డి.రాజేష్ కుమార్, రీచ్ ఎయిట్స్ ఈటీ , సీ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ డీ.ఏ.రాజు సంయుక్తంగా ఈ పుస్తకాన్ని రచించారు. దీనిని సచివాలయంలో సోమవారం సీఎం చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో సీఎం చంద్రబాబు జీవితాంశాలు, విజన్, విజయ సూత్రాలు, అభివృద్ధి విధానాలు వంటి వివిధ అంశాలను గురించి పొందు పరిచారు. ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన వారిలో వీఎన్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ బన్ బాబు తదితరులు ఉన్నారు.

# కార్మికుల హక్కులను హరించే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి.

## దేశవ్యాప్త ఆందోళనలో సిఐటియు ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా.

## సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు

బద్వేలు ఉదయం ప్రతినిధి



కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు)పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బద్వేలు రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీఓకి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు మాట్లాడుతూ స్వతంత్ర పూర్వం బ్రిటిష్ వారితో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలను విరమించుకోవాలని, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ఆప్కాస్ సంస్థను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించే చర్యలను విడనాడాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని, అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో కూడా విస్తరింప చేయాలని, భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లెయిమ్ లను సత్వరమే పరిష్కరించాలని, రాష్ట్రంలో 12వ వేతన సంఘాన్ని వెంటనే నియమించాలని ఆలోపు మధ్యంతర భృతి ఇవ్వాలని, సిపిఎస్ పెన్షన్ స్కీమ్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తదితర సమస్యలను పరిష్కరించుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని లేనిపక్షంలో జూలై 9 వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు గంగనపల్లె నాగార్జున,గంప సుబ్బరాయుడు, శివకుమార్,హరి, మున్సిపల్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు ,సత్యరాజు,దేవమ్మ,రామయ్య,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు విజయవంతం చేయాలి

బద్వేలు ఉదయం ప్రతినిధి



కడపలో మహానాడు ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో పోలిట్ బ్యూరో సభ్యులు , కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి పాల్గొన్నారు.కడపలో జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రులు, జిల్లా ఇంచార్జి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మహానాడు విజయవంతం కోసం శాఖలను ఏర్పాటు చేసి, ప్రతి శాఖకు స్పష్టమైన బాధ్యతలు అప్పగించబడగా, ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి.మహానాడును ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సమిష్టి కృషి అవసరం. ప్రతి ఏర్పాటును పకడ్బందీగా, గౌరవప్రదంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త పెండ్యాలను అభినందించిన బైరెడ్డి, దారపనేని

ఉదయం, కనిగిరి - ప్రతినిధి



నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతో భక్తి శ్రద్ధలతో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని భక్తులు ఇలవేల్పుగా భావించి మొక్కులు తీర్చుకుంటుంటారు. అటువంటి వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులందరికీ నిత్యం దర్శనం చేసుకునేందుకు ఎన్నో వ్యయ ప్రయాసాలతో దేవస్థానాన్ని నిర్మించిన ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ రావు ను దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డి లు అభినందించారు. వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో దేవస్థానంలో శుభకార్యాలు జరుపుకునేందుకు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారని పెండ్యాల సూర్యనారాయణరావును కొనియాడారు. దేవస్థానం ప్రధాన అర్చకులు బైరెడ్డి, దారపనేని లకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## పిల్లలను ప్రోత్సహించాలి

గ్రంథాలయ అధికారిని మధు లీల

కౌతాళం ఉదయం న్యూస్:




తల్లిదండ్రులు వారి పిల్లలు ను పెద్దలపట్ల కుటుంబ గౌరవాలను క్రమశిక్షణ .ఆటపాట పాటల్లో ప్రోత్సహించాలని. కౌతాళం గ్రంథాల అధికారిని మధులీల పేర్కొన్నారు సోమవారం గ్రంథాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం లో పిల్లలను ఆటపాటలతో మరియు చిత్రలేఖనంతో మరియు పుస్తకాలు చదవిపించడంలో వారిని అలరించారు. వారు మాట్లాడుతూ వేసవి సెలవులు చిన్నారులను తల్లితండ్రులు ఆటపాటల్లో అన్ని విధాలుగా ప్రోత్సహించాలని కోరారు. పిల్లలను చరవాణి తో సంబంధం లేకుండా గ్రంథాలయాల వైపు మళ్ళించడం మరియు పిల్లలను శ్రద్ధగా బాగోగులు చూసుకోవడం మంచిదని సూచించారు. చిన్నారులు గ్రంథాలయం రావడంతో వారిలో క్రమశిక్షణ బాధ్యత పెరుగుతుందని.సమాజం పట్ల పెద్దలపట్ల గౌరవం పెరుగుతుందని కోరారు.. సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం జూన్ 6 వరకు ఉంటుందని తల్లిదండ్రులు వారి పిల్లలు సద్వినియం చేసుకోవాలని కోరారు.

# వేములవాడ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ సమావేశం

## ముఖ్య అతిథిగా హాజరైన రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం



సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పీసీసీ పరిశీలకులు పక్రుద్దీన్ కృష్ణా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు,మార్కెట్ కమిటీ చైర్మన్లు ,ఇతర ముఖ్య నేతలు.

**మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.**

తెలంగాణ వ్యాప్తంగా నూతనంగా ఏఐసిసి సెక్రటరీ గతంలో ఎన్ఎస్ యు ఐ అధ్యక్షురాలిగా, పార్లమెంట్ సభ్యుడు గా ఇప్పుడు తెలంగాణ ఇన్చార్జి గా మీనాక్షి నటరాజన్ క్షేత్ర స్థాయిలో పార్టీ స్థానిక సంస్థల్లో కూడా విజయం సాధించాలని పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఎవరైతే గ్రామ కాంగ్రెస్ పార్టీని నడప గలుగుతారో వారే గ్రామ అధ్యక్షుడు గా ఎన్నుకోండి.మండల అధ్యక్షులు గా సమష్టిగా నిర్ణయం తీసుకోండిమీ అందరి కృషి శ్రమ తో తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది.

గతంలో అమలవుతున్న కార్యక్రమాలు తీసేయకుండా కొనసాగిస్తూనే 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,సన్న వడ్ల కి 500 బోనస్,సన్న బియ్యం పంపిణీ,రైతులకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ ,ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాలు అమలు చేస్తున్నాం..

ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతి ఇంటికి తీసుకుపోయి అన్ని ఎన్నికల్లో పార్టీ గెలిచేలా బాధ్యత మీది గ్రామ,మండల, జిల్లా కాంగ్రెస్ నేతలు పార్టీ అధికారంలోకి రావడానికి ఎలా కష్టపడ్డారో ఇప్పుడు కూడా క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యక్రమాలు తీసుకోవాలి.నీటిపారుదల పథకాలు కలికోట సూరమ్మ, అప్పర్ మానరు పనులు పూర్తి చేస్తున్నాం.శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆశీర్వాదంతో ఆలయం అభివృద్ధి చేస్తున్నాంఆర్థికంగా చిన్నాభిన్నం చేసి పోయారు కొంత ఇబ్బంది ఉంది.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రతి పౌరుడు తెలుసుకునేలా చేయడం జరిగిందిప్రతి పథకం పేదవాడికి అందేలాగా చేస్తున్నాం.నిన్న ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించాంసోలార్ ద్వారా మోటార్ సిస్టమ్ అమలు చేస్తున్నాంనిన్న 12600 కోట్లతో అచ్చంపేట లో ఈ పథకం ప్రారంభించుకున్నాం

రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పొందడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

హుస్నాబాద్ నియోజకవర్గంలో 1200 డబుల్ బెడ్ రూం సంక్షన్ చేస్తే 200 ఇల్లు కూడా నిర్మించలేదు.. 230 ఇల్లు ములకనురు సీఎం దత్తత తీసుకున్న గ్రామం వె ఉన్నాయి

మేము ఒక సంవత్సరంలోనే 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాంపేదలల్లో పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.

ప్రతిదీ రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారు

క్షేత్ర స్థాయిలో

పార్టీ బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలి

మన ప్రభుత్వం ఇచ్చిన మాట అమలు చేస్తుంది.

వేములవాడ నుండి ముంబై కి ఏసీ బస్సు పోయేలా ప్రారంభం చేసుకుంటున్నాం.

వేములవాడ ఆలయ అభివృద్ధి లో శృంగేరి పీఠాధిపతి చెప్పిన సలహా మేరకే విధంగానే జరుగుతుంది. ఇందులో వ్యక్తిగత రాజకీయ అవకాశాలు లేవువేములవాడ ఆలయ అభివృద్ధి లో వ్యాపారాలు ఇబ్బందులు పెట్టాలని మాకు లేదు.

పూజ కార్యక్రమాలకు ఇబ్బందులు లేవు

భక్తుల మనోభావాలు మేరకే ఆలయ అభివృద్ధి జరుగుతుంది. దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి మండలాలు గ్రామాల్లో పార్టీ పునఃనిర్మాణం జరగాలి అనుబంధ సంఘాలు, యువజన సంఘాలు బలోపేతం కావాలి.

## చరిత్ర తిరగరాసేలా కడపలో

# మహానాడు నిర్వహిస్తాం

### 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ

### కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి

కడపలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు ను చరిత్ర తిరగరాసేలా నిర్వహిస్తామని కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు మంగళవారం బద్వేల్ లో ఆయన మాట్లాడారు టిడిపి జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయించారు జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా కావడంతో మహానాడు పై తెలుగుదేశం పార్టీ పూర్తిగా దృష్టి పెట్టింది ఈ నెల 27 28 29 తేదీల్లో కడప నగర శివారు పబ్బాపురంలోని 125 ఎకరాల ఉపాధ్యాయుల లే అవుట్ లో ఏర్పాట్లు చక చక జరుగుతున్నట్లు ఆయన తెలిపారు మహానాడు జరిగే తొలి రెండు రోజులు 23 వేల ప్రతినిధుల సభ ఉంటుంది పార్టీ సిద్ధాంతాలు ఐడియాలజి పై రాయలసీమ అభివృద్ధిపై చర్చ ఉంటుందని పార్టీ నాయకులు చెబుతున్నారు చివరి రోజున 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించి పార్టీ సత్తా చాటాలని పార్టీ నాయకులు నడుము కట్టారు మానాడు విజయవంతం చేసేందుకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఉండేందుకు ఇప్పటికే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్ల శ్రీనివాసరావు అధ్యక్షతన కోఆర్డినేషన్ సమావేశం జరిగింది హెూంమంత్రి అనిత తోపాటు మంత్రులు పయ్యావుల కేశవ్ నిమ్మల రామానాయుడు అనగాని సత్య ప్రసాద్

గొట్టిపాటి రవికుమార్ రాంప్రసాద్ రెడ్డి సవిత బీసీ జనార్దన్ రెడ్డి ఎంపీలు కాలువ శ్రీనివాసులు ఎమ్మెల్యేలు పుత్త చైతన్య రెడ్డి ఆర్ మాధవి వరదరాజు రెడ్డి పుట్ట సుధాకర్ యాదవ్ అమర్నాథ్ రెడ్డి నల్లారి కిషోర్ రెడ్డి ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి బీద రవిచంద్ర మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి తాను టిడిపి కడప జిల్లా అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసులు రెడ్డి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూత్తా నరసింహారెడ్డి అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షుడు జగన్మోహన్ రాజు రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శులు గోవర్ధన్ రెడ్డి హరి ప్రసాద్ మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి బద్వేలు సమన్వయకర్త రితేష్ రెడ్డి జమ్మలమడుగు ఇంచార్జ్ భూపేష్ రెడ్డి ఆడ చైర్మన్ రూపానంద రెడ్డి ఏపీఐఐసి చైర్మన్ రామరాజు ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు ఖాదీ బోర్డు చైర్మన్ కేకే చౌదరి తదితర టిడిపి నాయకులు రావడం జరిగిందని చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు



**5 లక్షల ముందితో బహిరంగ సభ**

బహిరంగ సభను తెలుగుదేశం పార్టీ ప్రతిష్టత్మకంగా తీసుకుంది కడపకు సమీపంలో ఉన్న రాయలసీమ జిల్లాలతోపాటు నెల్లూరు ప్రకాశం జిల్లాలోని 50 నియోజవర్గం నుంచి ఐదు లక్షల మందిని సమీకరించాలని పార్టీ నిర్ణయించింది ఉమ్మడి కడప జిల్లా నుంచి 2.20 లక్షల మందిని జన సమీకరణ చేయాలని నిర్వహించినట్లు చైర్మన్ చెప్పారు ఇందులో భాగంగా కడప కమలాపురం నుంచి 50 వేల మందిని తీసుకురావాలని పార్టీ నాయకులు నిర్ణయించారు మిగతా నియోజకవర్గం నుంచి 15 వేల నుంచి 20 వేల వరకు జన సమీకరణ చేయాలని పార్టీ నాయకులు ఒక నిర్ణయానికి వచ్చారు జన సమీకరణ కోసం ఇంచార్జలను పెట్టారు కడపకుఆడపాటి రాజా బిటి నాయుడు బద్వేల్ కు అమర్నాథ్ రెడ్డి కమలాపురానికి ఏలూరు సాంబశివరావు జమ్మలమడుగు జయ నాగేశ్వరరావు ప్రొద్దుటూరుకు ప్రభాకర్ చౌదరిరాయచోటికి పుల్లారావు రైల్వే కోడూరు కు దీపక్ చౌదరి మైదుకూరుకు దేవినేని ఉమామహేశ్వరరావు పులివెందులకు ఆంజనేయులు నియమించారు అలాగే 50 నియోజకవర్గాలకు ఇంచార్జను నియమించారు

**3 రోజుల్లో వేదిక పూర్తి**

125 ఎకరాల్లో మహానాడు నిర్వహిస్తున్నారు ప్రస్తుతానికి ముళ్ళ పొదలు తొలగించి లెవెల్ చేశారు అయితే ఈనెల 23వ తేదీ లోపు వేదికను పూర్తి చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి చెప్పారు నేటి నుంచి రాత్రింబవళ్లు పనులు చేనున్నారు తొలి రెండు రోజుల్లో జరిగే ప్రతి నిధుల సమావేశానికి ఒక వేదిక బహిరంగ సభకు మరో వేదిక నిర్మిస్తున్నారు ఇక ఎగ్జిబిషన్ బ్లడ్ డొనేషన్ గ్యాలరీలు ఇలా అన్నింటిని అందుబాటులోకి తీసుకువస్తున్నారు నిర్వహణకు రెండు సంస్థలకు అప్పగించారు అలాగే బహిరంగ సభ సమీపంలోని పార్కింగ్ కు స్థలాన్ని కేటాయించడంతోపాటు అక్కడ అన్ని ఏర్పాట్లు చేయాలని అనుభవించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడు రోజులు పాటు ఇక్కడే బస చేస్తున్నారు ఈ నేపథ్యంలో ఆయన బసచేసే ప్రాంతాన్ని కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ఇప్పటికే పరిశీలించారని చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి చెప్పారు ముఖ్యమంత్రి బస చేసే ప్రాంతాల్లో భద్రత విఐపి లకు ట్రాఫిక్కు ఇబ్బంది లేకుండా గ్రీన్ ఛానల్ ట్రాఫిక్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించడం జరిగిందన్నారు వీఐపీలు వస్తున్నందున ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు చూస్తున్నారు

**కమిటీలు ఏర్పాటు**

మహానాడు ఏర్పాటలలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు 13 కమిటీలు నియమించినట్లు చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి చెప్పడం జరిగింది కోఆర్డినేషన్ స్టేట్ మేనేజ్మెంట్ కోఆర్డినేషన్ క్యాంపు కమిటీ పార్కింగ్ ఫుడ్ తొక్కిసలాట లేకుండా జనాభా మానతరింగ్ కమిటీ బ్లడ్ డొనేషన్ వాలంటరీ రిజిస్ట్రేషన్ హైజిన్ కమిటీ అకామిడేషన్ పూల డెకరేషన్ కమిటీ నియమించారు ఈ కమిటీలు వారికి కేటాయించిన పనులు చూసుకుంటూ సభకు వచ్చే ప్రతినిధుల కోసం ఉమ్మడి కడప జిల్లా విద్యాసంస్థలను బుక్ చేశారుకడప జిల్లా పబ్బాపురం వద్ద జరుగుతున్న మహానాడు కార్యక్రమం స్థల ఏర్పాట్లను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా పోలిట్ బ్యూరో సభ్యులు %ః% కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి మహానాడు ఏర్పాట్ల గురించి వివరించారు. ప్రాంగణంలోని మైదాన అభివృద్ధి, వేదికలు, సాంకేతిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లపై పల్లా శ్రీనివాస్ రావు వివరాలు తెలుసుకున్నారు. మహానాడును విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కార్యాచరణ అమలులో ఉందని చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి వివరించారు.

# భాషే మన ఐడి కార్డు కానీ అందులో ఏం నేర్పు తున్నాం

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ప్రాణి మనుగడకు ముఖ్యంగా కావలసింది గాలి నీరు ఆహారం గాలి ఉంటేనే ప్రాణి బ్రతుకుతుంది దానికి నీరు ఆహారం అవసరం అవుతాయి. సాహిత్యానికి కూడా అలాంటివే మూడు కావాలి భాష రూపం వస్తువు. భాష ఉంటేనే సాహిత్యానికి ఒక రూపం ఏర్పడుతుంది. రూపం పాఠకుడి మనసులో బొమ్మ కనబడితే వస్తువు ప్రకటించ బడుతుంది. దీన్నిబట్టి వస్తువుకన్నా రూపాని కన్నా భాష ఎంత ముఖ్యమో అర్థం చేసుకోవచ్చు. భాషే ఐడి కార్డు. భాషను మించిన ఐడెంటి కార్డు మనకు ఇంకొకటి లేదు. సూదివెంట దారంలా భాష సంస్కృతి సంప్రదాయాలు, జీవన విధానం అన్నీ వాటంతట అవే సాహిత్యంలో వచ్చి చేరుతాయి. అయితే ఇప్పుడు వాటిని కొంచెం ఎడిట్ చేసుకోవాల్సిన తరుణం వచ్చింది.

సాహిత్యంలో భాషను యాసను నిలుపుకోవడం అంటే మన తల్లిపాలు తీయదనాన్ని మనం గుర్తు చేసుకున్నట్టు. మన మట్టి వాసన మనం ఎలుగెత్తి చాట్ను కున్నట్టు. రెపరెపలాడే మన జెండా ని మనం ఎగరేసుకు ఉన్నట్టు. మన చిరునామా మనం సరిగ్గా చెప్పుకున్నట్టు. భాషే మూలం. భాషే కేంద్రకం. ఫలానా జిల్లా వాణి అని చెబితే చిరునామా పూర్తిగా చెప్పినట్టు కాదు. ఇంకా లోతుల్లోకి మూలాలలోకి వెళ్ళాలి. ఏ మండలమో, ఏ గ్రామమో, విధంగా చెబితే గానీ మన చిరునామా పూర్తి కాదు. చిరునామాని విశ్లేషించి చూస్తే అది వర్గాన్ని ఆర్థిక స్థోమతను కూడా తెలియజేస్తుంది. ఒక ప్రాంతం నుంచి వెలువడ్డ మంచి రచన మనకు అనేక విషయాలు తెలియజేస్తుంది. పువ్వు వెంట వచ్చేతావి లాగా, ఇక సాహిత్యం జీవిత దర్శనం అయినప్పుడు, జీవితానికి సంబంధించిన అన్ని అంశాలు అందులో చోటు చేసుకుంటాయి. ప్రధానంగా భాష. అసలు భాషే మూల వాహిక కనుక, భాష ఎంత స్పష్టంగా ఎంత సరళంగా వాడితే, ఆ రచన అంత స్పష్టంగా అంత సరళంగా అంత బలంగా తయారవుతుంది.

సాహిత్య పరిణామక్రమంలో ఒకప్పుడు పండితులు మాత్రమే రచనలు చేసేవారు. రచనలు గ్రాంధికంలో వచ్చేవి. భూస్వామ్య వ్యవస్థ పోయి ప్రజాస్వామ్య వ్యవస్థ వచ్చినట్టుగా, సాహిత్యం, గ్రాంధికం లోంచి వ్యావహారికంలో కి మారింది. వ్యవహారిక భాష, పత్రికా భాష, ఉమ్మడి భాష, అని ఏ పేరుతో అయినా పిలవవచ్చు. కానీ ప్రామాణిక భాష ఏదీఅంటే? ఏ ప్రాంతానికి ఆ ప్రాంతీయబాషే ప్రామాణికం. సృజనాత్మక రచనలు ఆయా ప్రాంతీయ భాషల్లో వచ్చినప్పుడే బలంగా

ఉంటుంది, అన్న విషయం నిర్వివాదాంశం. పరిపాలనా వ్యవస్థకు, శాస్త్ర సాంకేతిక విషయాలు వివరణకు, ఉమ్మడి భాష ఉపయోగించు కోవచ్చు. ఎందుకంటే ఆ భాష అందులోని విషయం అన్ని ప్రాంతాల వారికి అందాల్సి ఉంటుంది. సృజనాత్మకత రచనలు కూడా ఉమ్మడి భాషలో చేపట్టవచ్చు. ఈ విషయాన్ని ప్రతిభావంతంగా, దర్శింజేయవచ్చు. కవిగాని, రచయిత, గాని తీసుకునే ఇతివృత్తాన్ని బట్టి రచన ఏ, భాషలో ఉండాలనేది, నిజానికి ఆ రచనే నిర్దేశించుకుందిటుంది.




## 247 మిలియన్ల ప్రకటనలపై గూగుల్ వేటు!

టెక్ దిగ్గజం గూగుల్ కీలక నిర్ణయం తీసుకుంది. పెద్ద ఎత్తున ప్రకటనదారుల ఖాతాల్ని సస్పెండ్ చేసింది. డిజిటల్ యాడ్స్ ఎకోసిస్టమ్‌ను విశ్వసనీయంగా ఉంచే ప్రయత్నంలో భాగంగా ఈ కీలక అడుగు వేసింది. ప్రకటన విధాన నిబంధనల్ని ఉల్లంఘించిన కారణంగా 2024లో భారత్‌లో ఏకంగా 247.4 మిలియన్ల యాడ్స్‌ను తొలగించింది. 2.9 మిలియన్ల అడ్వర్టైజర్ ఖాతాలను సస్పెండ్ చేసినట్లు కంపెనీ తన నివేదికలో పేర్కొంది.

ప్రపంచవ్యాప్తంగా గూగుల్ 39.2 మిలియన్లకు పైగా ప్రకటనదారుల ఖాతాలను సస్పెండ్ చేసింది. 5.1 బిలియన్ ప్రకటనల్ని తొలగించినట్లు కంపెనీ తన వార్షిక యాడ్స్ సేఫ్టీ రిపోర్ట్‌లో తెలిపింది. గూగుల్ ప్రకటన విధాన నిబంధనల ఉల్లంఘనల జాబితాలో ఆర్థిక సేవలకు సంబంధించిన యాడ్స్ ముందు వరుసలో ఉన్నాయి. ట్రేడ్ మార్క్ ఉల్లంఘనలు, యాడ్స్ దుర్వినియోగం, జూదం, గేమ్స్‌కి సంబంధించిన ప్రకటనలు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

దేశంలో డిజిటల్ లావాదేవీలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఇటువంటి డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, బ్రాండ్ దుర్వినియోగం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో వినియోగదారులకు హాని కలిగించే ప్రకటనల్ని నిషేధిస్తూ గూగుల్ చర్యలు తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. నిరంతం పెరుగుతున్న మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు తమ సామర్థ్యాలను పెంచుకున్నట్లు గూగుల్ తెలిపింది. ముఖ్యంగా ఏఐ వీడియోల ప్రకటనలు పెరిగాయని ఈ సందర్భంగా పేర్కొంది. మోసాలను ప్రోత్సహించే ప్రకటనదారులను సస్పెండ్ చేసేందుకు 100 మందికి పైగా నిపుణుల బృందం కృషి చేశారని తెలిపింది. ఫలితంగా 7 లక్షలకు పైగా నేరపూరిత ప్రకటనదారుల ఖాతాల్ని శాశ్వతంగా నిలిపివేసినట్లు పేర్కొంది. దీంతో గతేడాదిలో ఈ తరహా స్కామ్ ప్రకటనలు 90 శాతం తగ్గాయని వెల్లడించింది.

## 'ఎక్స్'కు పోటీగా సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్.. ఓపెన్‌ఏఐ కసరత్తు



చాట్‌జీపీటీ మాతృ సంస్థ ఓపెన్‌ఏఐ త్వరలో సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌ను తీసుకురావాలని చూస్తోంది. 'ఎక్స్' లాంటి సామాజిక మాధ్యమ వేదికను పరిచయం చేయాలని చూస్తోందని సమాచారం. దీనికోసం ఇప్పటికే కసరత్తులు మొదలయ్యాయి. సంబంధిత వ్యక్తులు ఈ విషయాన్ని వెల్లడించినట్లు పలు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

ఓపెన్‌ఏఐ కొత్త సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ ఇంకా అభివృద్ధి దశలోనే ఉందని తెలుస్తోంది. కంపెనీ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ ఈ ప్రాజెక్ట్ కోసం బయటివ్యక్తుల నుంచి అభిప్రాయాల్ని ప్రైవేట్‌గా కోరుతున్నట్లు సమాచారం. అయితే ఈ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌ను స్వతంత్రంగా తీసుకొస్తారా? లేదా చాట్‌జీపీటీలో విలీనం చేస్తారా? అనే విషయం తెలియలేదు.






**కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు గారి కృషితో కర్నూలు టూ విజయవాడ విమాన సర్వీసులు త్వరలో నే ప్రారంభం కానున్నాయి.. విజయవాడ కు విమాన సౌకర్యం పై ఎం.పి నాగరాజు గారు ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు గారిని పలు మార్లు విన్నవించుకున్నారు.. తాజాగా ఈ నెల 16వ తేదీన జిల్లాకు వచ్చిన మంత్రి రామ్మోహన్ నాయుడు గారికి ఇదే విషయం పై ఎం.పి నాగరాజు గారు వినతిపత్రం సమర్పించారు.. దీని పై వెంటనే స్పందించిన మంత్రి రామ్మోహన్ నాయుడు గారు త్వరలోనే విమాన సర్వీసు ను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.. ఈ మేరకు ఈ రోజు మంత్రి గారు స్వయంగా ఎం.పి గారు కి ఫోన్ చేసి జులై 2 వ తేదీ నుంచి కర్నూలు టూ విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.. దీంతో మంత్రి రామ్మోహన్ నాయుడు గారికి ఎం.పి గారు కృతజ్ఞతలు తెలిపారు.. ఎన్నో ఏళ్లుగా ఉన్న విజయవాడ విమాన సర్వీసు కళను ఎం.పి నాగరాజు గారు సాకారం చేయడంతో జిల్లా వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు...**

## విప్రో లాభంలో 26% వృద్ధి.. ఒక్కో షేరుపై 6 డివిడెండ్




ప్రముఖ ఐటీ సేవల సంస్థ విప్రో త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికంలో కంపెనీ రూ.3,569.6 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే సమయంలో నమోదైన లాభంతో పోలిస్తే 25.9 శాతం వృద్ధి చెందింది. అదే సమయంలో ఆదాయం రూ.22,208.3 కోట్ల నుంచి 1.3 శాతం పెరిగి రూ.22,504.2 కోట్లకు చేరిందని తెలిపింది.పూర్తి ఆర్థిక సంవత్సరానికి విప్రో నికర లాభం 18.9 శాతం పెరిగి రూ.13 ,135.4 కోట్లుగా నమోదైంది. ఆదాయం 0.74 శాతం క్షీణించింది. ప్రపంచవ్యాప్త అనిశ్చితుల మధ్య 2026 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో విప్రో ఆదాయంలో 3.5 శాతం వరకు క్షీణత నమోదయ్యే అవకాశం కంపెనీ సీఈఓ, ఎండీ శ్రీనివాస్ పల్లియా అన్నారు. ఎన్ని సవాళ్లు ఉన్నప్పటికీ స్థిరమైన వృద్ధిపై దృష్టి సారించినున్నట్లు పేర్కొన్నారు.

గతేడాదిలో 2,32,614గా ఉన్న కంపెనీ ఉద్యోగుల సంఖ్య 2,33,346కి పెరిగింది. అయితే 2026 ఆర్థిక సంవత్సరంలో నియామక వివరాలను పేర్కొనలేదు. త్రైమాసిక ఫలితాల సందర్భంగా ఒక్కో షేరుకు రూ.6 చొప్పున మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. మార్కెట్ ముగిసే సమయానికి విప్రో షేరు విలువ ఎన్ఎస్ఈలో 1.48 శాతం పెరిగి రూ.247.60గా ఉంది.

## హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బాటలోనే ఐసీఐసీఐ బ్యాంక్




ప్రముఖ ప్రైవేటు రంగ బ్యాంక్ ఐసీఐసీఐ సేవింగ్స్ ఖాతా డిపాజిట్లపై వడ్డీ రేట్లలో కోత విధించింది. వడ్డీ రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. సవరించిన వడ్డీ రేట్లు నేటి (ఏప్రిల్ 16) నుంచే అమల్లోకి రానున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా రెపో రేటును తగ్గించడం తో పలు బ్యాంకులు డిపాజిట్లపై వడ్డీ రేట్లను రేట్లనూ తగ్గించడం ప్రారంభించాయి. ఇప్పటికే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించాయి. తాజాగా ఐసీఐసీఐ బ్యాంక్ ఇదే జాబితాలో చేరింది. ఆ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం.. రూ.50 లక్షల వరకు నిల్వలపై 2.75 శాతం వడ్డీని అందించనుంది. గతంలో ఇది 3 శాతంగా ఉంది. ఇక రూ.50 లక్షల కంటే ఎక్కువగా ఉంటే 3.25 శాతం వడ్డీ చెల్లించనుంది. హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంక్ కూడా ఇంతే మొత్తం వడ్డీ చెల్లిస్తున్నాయి.

## ఎన్టీఆర్ నగర్ గంగమ్మ జాతరలో ఎమ్మెల్యే

**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి మే 20**



పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ లో గంగమ్మ తల్లి జాతరలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి , గంగమ్మ తల్లి వారిని దర్శించుకొని, అమ్మ వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి జాతరలు, ఉత్సవాలు, పండుగలు మన సంస్కృతిలో భాగమని, ఇలాంటి సంస్కృతి సంప్రదాయాలను మన మందరం కొనసాగించడం మన కర్తవ్యం అని తెలిపారు. అమ్మ వారి దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై వుండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో జీవించాలని ఆశాభావం వ్యక్తం చేసారు.

## ధరణి పెండింగ్ ఫిర్యాదు

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి జిల్లా న్యూస్...దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం మదనాపురం మండలం ద్వారక నగర్ గ్రామంలో క్షేత్ర స్థాయిలో పర్యటించి ధరణి పెండింగ్ ఫిర్యాదును పరిష్కరించిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి...దాదాపు సంవత్సర కాలం నుండి పెండింగ్ లో ఉన్న ధరణి పెండింగ్ కేసులను( నేడే మంగళవారం) ఉదయం జిల్లా కలెక్టర్ స్వయంగా మోకా మీదికి వెళ్లి రెవెన్యూ అధికారులు గ్రామస్తులతో మాట్లాడి సమస్య పరిష్కరించారు. కొత్త కాపు రామయ్య తండ్రి పేరు చిన్నయ్య భూమిని గతంలో ఉన్న రెవెన్యూ అధికారి నోషనల్ ఖాతామార్చడంతో సదురు భూ యజమాని ధరణిలో దరఖాస్తు చేసుకున్నారు. ఆట్టి భూమిని రెవెన్యూ అధికారులతో సర్వే చేయించిన అనంతరం కొత్త కాపు రామయ్య కు చెందిన 25 గుంటల భూమిని నోషనల్ ఖాతా నుండి తొలగించి పట్టా భూమి గా మారుచుతూ పంచనామ చేయించారు. ఇకనుండి వ్యవసాయం చేసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి రైతులను సూచించారు. భూ సమస్య పరిష్కరించినందుకు. రైతు కలెక్టర్ కు ధన్యవాదములు తెలిపారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. మదనాపురం తహసిల్దార్ అబ్రహం లి%శీ%క్కన్. మండల గిర్దార్ రాజేశ్వరి. మండల సర్వేర్ సుచరిత మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. వనపర్తి జిల్లా కనెక్టరేట్ ధరణి ఆపరేటర్ శంకర్ నాయక్. రైతులు రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నరు...

## కాలభైరవ స్వామికి మరియు కాళికామాత అమ్మవారికి ఉదయం నుండి భక్తుల చేత అభిషేకాలు

**ఉదయం న్యూస్**





ఈరోజు మంగళవారం బహుళ అష్టమి సందర్భంగా చిన్న కందుకూరు గ్రామంలో వెలిసిన కాలభైరవ స్వామికి మరియు కాళికామాత అమ్మవారికి ఉదయం నుండి భక్తుల చేత అభిషేకాలు మరియు విశేష పూల అలంకరణ జరిగినది, మధ్యాహ్నం ఒంటిగంటకు దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలోఅన్నప్రసాద వితరణ జరిగినది, శ్రీరామ దండు భజన సంఘం ( పుల్లయ్య) వారు భజన చేశారు, అధిక సంఖ్యలో భక్తులు మరియు మహిళా మూర్తులు పాల్గొని స్వామి దర్శనం చేసుకున్నారు, కాలభైరవ స్వామికి జై ఇట్లు చిన్న కందుకూరు గ్రామ ప్రజలు మరియు దేవాలయ కమిటీ వారు.

## నిస్సాన్ నుంచి డ్రైవర్‌లెస్ కార్లు



ప్రముఖ వాహన తయారీ సంస్థ నిస్సాన్ త్వరలో డ్రైవర్ లెస్ కార్లను తీసుకురానుంది. ప్రస్తుతం మార్కెట్లో వీటి ట్రెండ్ నడుస్తున్న వేళ ఈ సెగ్మెంట్‌లోకి ఎంట్రీ ఇవ్వాలని చూస్తోంది. అందులో భాగంగానే తన తదుపరి తరం అటానమస్ డ్రైవింగ్ టెక్నాలజీతో కూడిన తొలి కారును 2027 ఆర్థిక సంవత్సరం నాటికి తీసుకురానున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ అటానమస్ డ్రైవింగ్ టెక్నాలజీని 'ప్రోపైలట్ టెక్నాలజీ'గా నిస్సాన్ పేర్కొంటోంది. నెక్స్ట్ జనరేషన్ లిడార్, వేవ్ AI డ్రైవర్ సాఫ్ట్‌వేర్‌తో ఈ కారు పనిచేస్తుంది. ఈ ఏఐ డ్రైవర్ సాఫ్ట్‌వేర్ అత్యంత సంక్లిష్టమైన సమయంలోనూ మనిషిలా విధిని నిర్వహిస్తుందని నిస్సాన్ పేర్కొంది. ఇది రియల్-టైమ్ రికగ్నైజేషన్ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

కారులో సాఫీగా ప్రయాణిస్తున్న సమయంలో అకస్మాత్తుగా ముందున్న వాహనం బోల్తాపడటం, ఏదైనా సంఘటనతో ఎదురుగా వస్తున్న వాహనం సడన్‌గా ఆగిపోవడం వంటి సంఘటనలు జరుగుతుంటాయి. ఇలాంటి సమయంలో వాహనంలోని సాంకేతికత సాయంతో వెంటనే పరిస్థితిని అర్థం చేసుకొని ప్రమాదం బారిన పడకుండా వాహనాన్ని చాకచక్యంగా నడుపుతుంది. పైనుంచి పడే వస్తువులను గుర్తించేందుకు ఇందులోని 3D స్పేస్ రికగ్నైజేషన్ సాయపడుతుంది. వేవ్ ఏఐ అనేది డ్రైవింగ్ కోసం ఏఐని రూపొందించేందుకు పనిచేస్తున్న అంతర్జాతీయ కృత్రిమ మేధ సంస్థ. రియల్ వరల్డ్ డేటా, జెన్‌ఏఐ టెక్నాలజీ సాయంతో ఈ ఏఐ మోడల్‌ను అభివృద్ధి చేశారు.

## యాంటీ ట్రస్ట్ ట్రయల్.. 1 బిలియన్ డాలర్లతో సెటిల్‌మెంట్‌కు యత్నించిన జుకర్‌బర్గ్




మెటా సంస్థ అతిపెద్ద యాంటీ ట్రస్ట్ ట్రయల్‌ను ఎదుర్కొంటోంది. మార్కెట్లో గుత్తాధిపత్యం ఆరోపణల నేపథ్యంలో యూఎస్ ఫెడరల్ ట్రేడ్ కమిషన్ మెటా అధినేత మార్క్ జుకర్‌బర్గ్‌ను ప్రశ్నిస్తోంది. అయితే ఈ ట్రయల్‌కు ముందు సెటిల్‌మెంట్ యత్నాలు జరిగాయని అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి.

విచారణకు ముందు జుకర్‌బర్గ్.. ఎఫ్‌టీసీ ఛైర్మన్ ఆండ్రూ ఫెర్గూసన్‌ను సంప్రదించారని ఆ కథనాలు పేర్కొన్నాయి. తొలుత 450 మిలియన్ డాలర్లు ఆఫర్ చేశారని, అయితే విచారణ సమీపిస్తోన్న సమయంలో ఆ మొత్తాన్ని 1 బిలియన్ డాలర్లకు (భారత కరెన్సీలో రూ.8,569 కోట్లు) పెంచారని సమాచారం. అయితే దానిని ఛైర్మన్ తిరస్కరించారు. ఎఫ్‌టీసీ 30 బిలియన్ డాలర్లు ఆశిస్తోందని, 18 బిలియన్ డాలర్ల కంటే తక్కువ ఏ సెటిల్‌మెంట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి సుముఖత వ్యక్తం చేయలేదని పేర్కొన్నాయి. ట్రయల్‌ను తప్పించుకునేందుకు మెటా సీఈఓ ఒక పిచ్చి ప్రయత్నం చేశారని వెల్లడించాయి.

పోటీ లేకుండా చేసేందుకు దీర్ఘకాలిక వ్యూహంలో భాగంగానే ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్ (WhatsApp And Instagram)ను మెటా కొనుగోలు చేసిందని ఎఫ్‌టీసీ ఆరోపించింది. సామాజిక మాధ్యమ రంగంలో ఏకఛత్రాధిపత్యం కోసం ఆ కంపెనీ ప్రయత్నించిందని దుయ్యబట్టింది. ఈసందర్భంగా కొన్ని అంతర్గత మెయిల్స్‌ను కమిషన్ ప్రస్తావించింది. అందులో మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ చేసిన ఈ-మెయిల్ కూడా ఉంది. 'పోటీ పడడం కంటే వాటిని కొనుగోలు చేయడమే ఉత్తమం' అని జుకర్‌బర్గ్ ఆ సందేశంలో పేర్కొన్నారని, దాన్ని బట్టి వారి వ్యూహం ఏంటో అర్థమవుతుందని కమిషన్ వ్యాఖ్యానించింది. ఈ విచారణపై మెటా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. తమ కంపెనీ పెట్టుబడులు పెట్టకపోయి ఉంటే.. ఆ యాప్స్‌నకు ఇంత ఆదరణ వచ్చేది

కాదని మెటా న్యాయవాది తమ ఫైలింగ్‌లో పేర్కొన్నారు. ఒకవేళ, కోర్టు ఉత్తర్వులు మెటాకు వ్యతిరేకంగా వస్తే.. కమిషన్ తీసుకునే నిర్ణయం కీలకం కానుంది. ఫలితంగా ఈ టెక్ కంపెనీ ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్‌ను విక్రయించాల్సి రావొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# అటుకులని అలా తింటూ.. ఇలా బరువు తగ్గండి..



అటుకులు.. చాలా మంది ఈజీగా చేసే స్నాక్స్‌లో అటుకులు కూడా ఒకటి. వీటితో పోహా, పాలల్లో కలిపి తినడం, దోశ, ఇడ్లీ పిండిల్లో కూడా వాడతారు. వీటిని తీసుకోవడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. ఇవన్నీ మనకు తెలియకుండానే వీటిని ఇన్నిరోజులుగా తింటున్నాం. పూర్తి వివరాలు తెలుసుకోండి. ఫైబర్ కంటెంట్, ఐరన్ కంటెంట్, పొటాషియం వంటి వివిధ రకాల పోషకాలు శరీరానికి శక్తిని. కొలెస్ట్రాల్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ చేస్తాయి.

ఇది ఇన్సులిన్ మోతాదు మెరుగైన వినియోగాన్ని కూడా నిర్ధారిస్తుంది. అందువల్ల, ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహారాన్ని అనుసరించాలనుకునేవారికి అటుకులు బెస్ట్ ఆప్షన్.

కార్బోహైడ్రేట్స్ మన బాడీకి లభించే అత్యుత్తమ పోషకాల్లో ఒకటి. ఇది మన శరీర శక్తి స్థాయిలను పెంచుతుంది. మన శరీరాన్ని సైడ్ ఎఫెక్ట్స్‌కి దూరం చేస్తుంది.


అటుకుల్లో ఎక్కువగా కార్బోహైడ్రేట్ కంటెంట్ ఉంటుంది. ఇది బాడీ వెయిట్‌ని బ్యాలెన్స్ చేస్తుంది. ఇది బరువు నియంత్రణలో అలాగే ఆక్సీకరణ ఒత్తిడిని బ్యాలెన్స్ చేయడంలో హెల్ప్ చేస్తాయి.




ప్రాసెస్డ్ కార్బోహైడ్రేట్స్‌కి వ్యతిరేకంగా పనిచేస్తాయి. మంచి కార్బోహైడ్రేట్స్ తీసుకోవడం వల్ల మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

ఉదయాన్నే అటుకులతో తయారైన పోహా, దద్ధ్యోజనం వంటి ఫుడ్స్ తీసుకోవడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. దీని వల్ల బరువు కూడా కంట్రోల్ అవుతుంది.

అటుకులు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా ఉంటుంది. ఈ అటుకులతో పండ్లు, కూరగాయలు, పెరుగు వంటివి కలిపి కూడా తీసుకోవచ్చు. అదే విధంగా , ఆరోగ్య నిపుణురాలు రిచా గంగాని ప్రకారం ఈ అటుకులు ఆరోగ్యానికి చాలా మంచిది. పోహా తిన్నప్పుడు త్వరగా జీర్ణమవ్వదు. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంటుంది. అదే విధంగా, దీనిని పోహాలా చేసుకుని తినొచ్చు. అందులో ఎక్కువగా కూరగాయలు, పల్లీలు, బఠానీలు వేయాలి. అప్పుడు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇక వీటితో పాటు పాలు, పెరుగు కలిపొచ్చు. వీటితో పాటు పండ్లు కలిపి తినొచ్చు. కాబట్టి తక్కువగా ఉంటుంది. దీని వల్ల బరువు తగ్గుతారు. అదే విధంగా తక్కువ పరిమాణంలోనే తీసుకోవడం మంచిది. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.



# ఈ 5 ఆహారాలు న్యాచురల్ స్కిన్‌కేర్‌గా పని చేస్తాయ్..!



సన్‌స్క్రీన్.. స్కిన్‌కేర్ కచ్చితంగా ఉండాల్సింది. వేసవికాలం, వర్షాకాలం.. ఏ సీజన్ అయినా సన్‌స్క్రీన్ కచ్చితంగా అప్లై చేసుకోవాలి. ముఖానికి ట్యాన్ పట్టకూడదన్నా, ఎండ ప్రభావానికి చర్మం పాడవకూడదన్నా... సన్‌స్క్రీన్‌లోషన్ రాసుకోవడం తప్పనిసరి. మనం సన్‌స్క్రీన్‌కు చాలా ఖర్చు చేస్తూ ఉంటాం. అయితే, మనం తీసుకునే ఆహారం కూడా సన్‌స్క్రీన్‌లా రక్షిస్తుందని నిపుణులు చెబుతున్నారు. కొన్ని ఆహారం పదార్థాలు.. విపరీతమైన వేడిని నివారించడంలో, మన చర్మాన్ని లోపల నుంచి రక్షించడానికి సహాయపడతాయి. మన చర్మాన్ని సూర్యరశ్మి నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి డైట్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.?

మన ఆహారం సూర్యకిరణాలను నిరోధించడంలో ఎలా సహాయపడుతుంది?

మన ఆహారం సూర్యకిరణాలను నిరోధించడంలో ఎలా సహాయపడుతుంది?

మనం తీసుకునే ఆహారం.. చర్మ సంరక్షణకు కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అధిక నీటి కంటెంట్ ఉన్న ఆహారం మన డైట్‌లో చేర్చుకుంటే.. శరీరంలోని సోడియం, పొటాషియం, మాంగనీస్ కోల్పోయిన ద్రవం, పోషకాలను తిరిగి నింపడానికి తోడ్పడుతుంది. అధిక వాటర్ కంటెంట్ ఉన్న ఆహారాలు.. మన శరీరాన్ని హైడ్రేటింగ్‌గా ఉంచడానికి సహాయపడతాయి. సూర్యుని రేడియేషన్ నుంచి చర్మాన్ని రక్షించడానికి తోడ్పడతాయి, చర్మం టాన్ అవ్వకుండా కాపాడుతుంది, ఇది చర్మశుద్ధి, ఇతర అనారోగ్యాలను నివారిస్తుంది.



నిమ్మరసంలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి యూవీ కిరణాలను నుంచి చర్మాన్ని రక్షించడానికి తోడ్పడతాయి. నిమ్మరసంలోని విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఫ్రీరాడికల్స్ కారణంగా.. చర్మ కణాలు దెబ్బతినకుండా రక్షిస్తుంది.



గ్రీన్ టీలో మెండుగా ఉండే రెసిపెరిట్రాల్ పదార్థం శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుంది. రక్తం గడ్డకట్టకుండా చూస్తుంది. దీంట్లోని యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్స్, అమైనో యాసిడ్స్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు హానికారక బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడతాయి. శరీరంలోని మలినాలను బయటకు పంపిస్తుంది. అలర్జీలతో పోరాడుతుంది. గ్రీన్ టీలోని యాంటీఆక్సిడెంట్లు.. సూర్యరశ్మి నుంచి చర్మాన్ని రక్షిస్తాయి.



మజ్జిగలో పోషకాలు అధికంగా ఉంటాయి. మజ్జిగలో సోడియం, క్యాల్షియం మూలకాలు మెండుగా ఉంటాయి. వీటితోపాటు ప్రొటీన్లు, మినరల్స్ కూడా. ఇవి శరీరానికి కావాల్సిన శక్తిని, పోషకాలను అందిస్తాయి. మజ్జిగ శరీరంలో పేరుకుపోయిన మలినాలను బయటకు పంపించేస్తుంది. అలాగే జీవక్రియ రేటును పెంచి బరువు నియంత్రణకు తోడ్పడుతుంది. దీనిలోని పోషకాలు సూర్యకిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తుంది. ఇది ముడతలు, ఫైన్ లైన్లను నివారిస్తుంది.



టమాటాలోని లైకోపీన్, రేడియేషన్‌లను గ్రహిస్తుంది. సన్‌బర్న్ ప్రమాదాలను నివారిస్తుంది. టమాటాలోని యాంటీఆక్సి డెంట్లు.. సూర్యకిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తాయి.

కొబ్బరి నీళ్లను సహజమైన మాయిశ్చరైజర్ అని పిలుస్తుంటారు, ఇది చర్మానికి పోషణ అందిస్తుంది. కొబ్బరి నీళ్లు రోజూ తాగితే చర్మం మృదువుగా, తేమగా ఉంచుతాయి. కొబ్బరి నీళ్లలోని పోషకాలు.. చర్మంలోని మలినాలను తొలగించి స్కిన్ టోన్‌ని మెరుగుపరుస్తుంది, సూర్యరశ్మి నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# ఫ్యాషన్‌గా కనిపించాలనుకుంటే...





ఫ్యాషన్ ప్రపంచంలో ఆడవారికి ప్రత్యేక స్థానం ఉంటుంది. వారి వయసు పెరిగినా కూడా చూడడానికి ఫ్యాషన్‌గా కనిపించాలని వారు ఎంచుకునే ప్రతి వస్తువును అందంగా యూనిక్‌గా ఉండాలని చూసుకుంటుంది.

మరీ ముఖ్యంగా యాక్సెసరీస్, బట్టల ఎంపిక విషయంలో కొన్ని టిప్స్ ఫాలో అవుతారు. ఇందులో మహిళలు ధరించే నగలు, హెయిర్ స్టైల్స్, హ్యాండ్ బ్యాగ్స్, బట్టలు, వాచెస్, హై హీల్స్ ఇలా ఎన్నో.. ఎన్నెన్నో ఉంటాయి. అయితే.. ఇలాంటి వాటిలో మరికొన్ని వస్తువులు కూడా మీరు ఫ్యాషన్‌గా కనిపించేందుకు హెల్ప్ చేస్తాయి. అవేంటో చూద్దాం.

గతంలో ఒడ్డాణాలు ఉండేవి. అవే కాస్త మోడ్రన్‌గా మారి స్లిమ్ బెల్ట్, హిప్ బెల్ట్‌గా వచ్చాయి. దీని వల్ల బాడీషేప్ చక్కగా కనిపిస్తుంది. అటూ సాంప్రదాయమైన డ్రెస్సెస్, ఇటు మోడ్రన్ డ్రెస్సెస్.. ఇలా ఎలాంటి డ్రెస్సెస్‌పైనా కూడా సెట్ అయిపోతాయి. ఇవి బ్లేజర్స్‌పై కూడా బాగుంటాయి. ప్రజెంట్ మార్కెట్లో చాలా మోడల్స్, మెటల్స్ ఇలా ఎలా అయినా దొరుకతాయి. అయితే బ్లేజర్స్‌పై వాడాలంటే బ్లాక్, హాఫ్ వైట్‌లోవి ఎంచుకోవచ్చు.

చీరలు కట్టుకున్నప్పుడు ఇలా రెడీ అయితే లుక్ అదిరిపోద్ది.. సన్ గ్లాసెస్ అటూ ఫ్యాషన్‌గా కనిపిస్తూనే ఇటు కళ్ళని కూడా కాపాడుతుంది. ఇది చాలా మంది కేవలం బీచెస్‌కి వెళ్ళినప్పుడు మాత్రమే పెట్టుకుంటారు. కానీ, అలా కాదు ఎండలో బయటికి వెళ్ళినప్పుడు ఎప్పుడైనా వేసుకోవచ్చు. అయితే, అందుకోసం మీరు చక్కగా మీకు సూట్ అయ్యే సన్ గ్లాసెస్‌ని ఎంచుకోవచ్చు. వాచెస్ కూడా మీ ఫ్యాషన్ ట్రెండ్‌ని పెంచుతాయి. మనలో చాలా మంది డ్రెస్సెస్‌కి సూట్ అయ్యే వాచెస్‌ని పెట్టుకుంటారు. దీని వల్ల మరింత ఫ్యాషన్‌గా కనిపిస్తారు. అందుకోసం మీరు మంచి అందమైన, బ్రాండెడ్ వాచెస్ ఎంచుకోవచ్చు. ఈ మధ్యకాలంలో చాలా మంది స్మార్ట్ వాచెస్ వాడుతున్నారు. అలా అయినా వాడొచ్చు. లేదా బ్రాస్‌లెట్స్‌ని కూడా ట్రై చేయొచ్చు అదే విధంగా నెక్‌పీస్, బ్యాంగిల్స్, చెవిపోగులు కూడా మనల్ని ఫ్యాషన్ ఐకానిక్‌గా కనిపిస్తాయి. చెవులు, చేతులు, మెడపై ఇలా వీటిని కూడా స్టేట్‌మెంట్ పీసెస్ ఎంచుకోండి. ముక్కెర పెట్టుకోవాలనుకుంటున్నారా.. ఇలాంటివి బావుంటాయ్.. హ్యాండ్ బ్యాగ్స్.. హ్యాండ్ బ్యాగ్స్ అనేవి కూడా మీ ఫ్యాషన్‌ని ఎలివేట్ చేస్తాయి. కాబట్టి, మంచి హ్యాండ్ బ్యాగ్ ట్రై చేయండి. ఇందులో బ్రాండ్‌వి అయితే బావుంటాయి. అందుకోసం డబ్బు ఎక్కువగా ఖర్చు చేయాల్సిన అవసరం లేదండి.. మన బడ్జెట్‌ని కూడా ఎంచుకోవచ్చు. అదే విధంగా, ఒకటే బ్యాగ్ కాకుండా ఓ రెండు మూడు కొని పెట్టుకోండి. అవి అకేషన్‌ని బట్టి స్టైల్ చేయొచ్చు. ఇందులో మీ బ్యూటీ ప్రోడక్ట్స్‌ని కూడా ఈ బ్యాగులోనే పెట్టుకు నేలా ప్లాన్ చేయండి. అందుకోసం ముందుగానే అన్ని ఆలోచించి వాటిని కొనడం మంచిది.

# పిల్లల్ని ఇలా అస్సలు కూర్చోనివ్వకండి..



మనం కూర్చునే పొజిషన్‌ని బట్టి కూడా హెల్త్ కండీషన్ ఉంటుంది. ఈ నేపథ్యంలోనే పిల్లలు ఒక్కోసారిఆకారంలో కూర్చుంటారు. అలాంటప్పుడు ఏం జరుగుతుంది.. ఏమైనా సమస్యలొస్తాయా.. రాకుండా ఏం చేయాలో తెలుసుకోండి.

పిల్లలకి ఎన్నో అలవాట్లు ఉంటాయి. వారు తెలిసి తెలియక చేసే కొన్ని పనులు పెద్దవారికి చాలా ఇష్టం. వారి బుజ్జి బుజ్జి మాటలు, బుడి బుడి నడకలు, కాస్తా తింగరి చేష్టలు ఇలాంటివన్నీ కూడా వారు ఎదుగుతున్న క్రమంలో పెద్దవారు బాగా ఎంజాయ్ చేస్తారు.

పిల్లలు కూర్చునే విధానంలో చాలా కొత్తదనం ఉంటుంది. ఒక్కోరోజు ఒక్కోలా కూర్చుంటారు. అలా కూర్చునే విధానంలో %ఔ% ఆకారంలో కూర్చుంటారు. ఇది కాస్తా వింతగా ఉన్నా మనకి ఆశ్చర్యకరంగా ఉంటుంది. ఇలా పిల్లలు కూర్చోగలరు కానీ, పెద్దలు కూర్చోలేరు. పిల్లలు ఎంతసేపైనా ఇలా కూర్చోగలరు. కానీ, నిజానికి అస్సలు అలా కూర్చోకూడదని చెబుతున్నారు నిపుణులు. ఇలా కూర్చుంటే వెంటనే వారిని అలా కూర్చోకూడదని తెలియజేయాలి. ఏం జరుగుతుందంటే.. కొంత మంది పిల్లలు కాస్తా తక్కువ సమయం ఇలా కూర్చుంటే.. మరికొంత మంది పిల్లలు ఎక్కువసేపు ఇలా కూర్చుంటారు. అయితే, ఇదే అలవాటుగా మారితే అది వారి శరీర ఆకృతి, కదలికలపై కూడా ప్రభావం చూపుతుంది. ఇలా కూర్చున్నప్పుడు కండరాలు బలపడవు. ఎందుకంటే ఈ భాగంలోని కండరాలు ఎలాంటి పనిచేయవు. ఇలా కూర్చుంటే వెన్నెముక కండరాలు బలహీనమవుతాయి. ఈ పోశ్చర్ కారణంగా కండరాలు వంకరగా మారతాయి.

ఈ పోశ్చర్‌లో కూర్చున్న పిల్లలకి ఎముకలకి సంబంధించిన వ్యాధులు, యాంటీరియర్ క్రూసియేట్ లిగమెంట్ సమస్యలు, వెన్నునొప్పి మొదలైన సమస్యలొస్తాయి. కూర్చున్నప్పుడు బ్యాలెన్స్ తగ్గుతుంది. దీంతో ఎదుగుదల ఉండదు. నడిచేటప్పుడు పాదాల ఎదుగుదల ఉండదు. నడుము సమస్యలు, నడుము బలహీనంగా మారడం, కండరాల బలహీనమవ్వడం వంటి సమస్యలొస్తాయి. సెరిబ్రల్ పాల్సీ ఉన్న పిల్లలు, బ్రెయిన్ ఎదుగని పిల్లలు, తొడ కండరాల సమస్యలు ఉన్న పిల్లలు కూడా ఈ విధంగా కూర్చుంటారు.

పిల్లలు ఇలా కూర్చున్నప్పుడు వెంటనే వారికి చెప్పి మామూలుగా కూర్చోమని చెప్పాలి. అదే విధంగా, బయటకి వెళ్ళి ఆడుకోమనండి. ఎక్కువసేపు ఒకే పోశ్చర్‌లో కూర్చోకుండా చూడండి.

అవసరమనుకుంటే డాక్టర్స్ హెల్ప్ తీసుకోండి. పిల్లలు ఈ పొజిషన్‌లో కూర్చోకుండా చూడండి. ఒక్కసారిగా ఈ అలవాటుని దూరం చేయాలంటే కష్టం. కానీ, మెల్లిమెల్లిగా ఈ అలవాటుని దూరం చేయండి.

ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# పిల్లలకి మసాజ్ చేసే ఆయిల్‌ని ఇంట్లోనే తయారుచేయండిలా






సాధారణంగా పిల్లలకి స్నానం చేయించే ముందు నూనెతో మసాజ్ చేస్తారు. దీని గురించి బయట నుంచి కొనుక్కొని మసాజ్ చేస్తారు. అలా బయట నుంచి తీసుకొచ్చింది కాకుండా ఇంట్లోనే

పిల్లల జుట్టు, స్కిన్ పెద్దలతో పోలిస్తే డిఫరెంట్‌గా ఉంటాయి. వారు వాడే ప్రోడక్ట్స్‌లో ఏదైనా కెమికల్స్ ఉంటే అది స్కిన్, హెయిర్‌పై నెగెటీవ్ ఎఫెక్ట్స్‌ని చూపిస్తాయి. పిల్లలకి బాత్ ఆయిల్స్ ప్రోడక్ట్స్ తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. నేడు మార్కెట్లో చాలా ప్రోడక్ట్స్ అందుబాటులో ఉంటున్నాయి. అవన్నీ కూడా ఎంత వరకూ సురక్షితమో తెలుసుకోవాలి. అందుకే, ఎలాంటి కెమికల్స్ లేకుండా ఇంట్లోనే తయారు చేయాలి.

బేబి హెయిర్ ఆయిల్‌ని తయారు చేసేందుకు ముందుగా ఆముదం తీసుకోండి. అదే విధంగా, స్వచ్ఛమైన ఆలివ్ ఆయిల్ ఓ కప్పు తీసుకోండి. అందులో మీకు కావాలంటే ఓ చుక్క లావెండర్ ఆయిల్ కలపండి. వీటన్నింటిని బాగా కలపండి. ఇలా తయారైన ఆయిల్‌ని బేబి స్కిన్, హెయిర్‌కి కూడా అప్లై చేయొచ్చు.

ఇవి గుర్తుపెట్టుకోండి.. ఈ నూనెని తయారు చేయడానికి మీరు కొబ్బరి నూనెతో పాటు ఆలివ్ ఆయిల్‌ని వాడినప్పుడు అవి స్వచ్ఛమైనవే తీసుకోవాలి. ఇందుకోసం కొబ్బరినూనెని ఇంట్లోనే తయారు చేయొచ్చు. ఇవి స్వచ్ఛంగా లేకపోతే చాలా చర్మ సమస్యలు వస్తాయి.

డబుల్ బాయిల్.. బేబి ఆయిల్ అప్లై చేసేటప్పుడు డబుల్ బాయిల్డ్ మెథడ్‌లో ఆయిల్‌ని వేడి చేయండి. చాలా మంది ఓ గిన్నెలో నేరుగా వేడి చేస్తారు. కానీ, అస్సలు అలా చేయొద్దు. డబుల్ బాయిల్ మెథడ్‌లో నూనె వేసి వేడి చేసి దాంతో మసాజ్ చేయండి. ఇలా తయారుచేసిన నూనెని ఓ గాజు సీసాలో ఉంచండి. ప్లాస్టిక్ బాటిల్‌లో పెట్టకపోవడమే మంచిది. అలాగే ఆయిల్‌ని ఎండలో పెట్టండి. పెద్దవారు ఏదైనా బ్యూటీ ప్రోడక్ట్ వాడే ముందు ప్యాచ్ టెస్ట్ చేస్తాం. కొంచెం తీసుకుని చేతికి రాస్తారు. అలానే ఇప్పుడు రాయండి. ఏం ఇబ్బంది లేకపోతే అప్పుడు మాత్రమే వాడండి. వాడే ముందు కూడా ఓ సారి వారి చేతిపై కాస్తా రాసి చూడండి. ఎలాంటి సమస్య రాకపోతే అప్పుడు జుట్టుకి, చర్మంపై మసాజ్ చేసి స్నానం చేయించండి. అయితే ఎక్కువ రోజులు నూనెని వాడొద్దు. ఎప్పటికప్పుడు తాజాగా తయారు చేసిన నూనెని మాత్రమే వాడండి. అయితే, ఇవన్నీ కూడా స్వచ్ఛమైనవి వాడితే మరీ మంచిది.





# అబార్షన్ కావాలని ట్యాబ్లెట్స్ వాడుతున్నారా..

అబార్షన్ చేయించుకునేందుకు నేడు ఎన్నో మార్గాలు ఉన్నాయి. ఇందులో ట్యాబ్లెట్స్ వేసుకోవడం కూడా ఓ పద్ధతి. దీని గురించి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో పూర్తి వివరాలు తెలుసుకోండి.

కొంతమంది పిల్లలు అప్పుడే వద్దనుకుంటారు. అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అయినా ప్రెగ్నెంట్ అయితే.. ముందుగా డాక్టర్‌ని సంప్రదించాలి. అంతేకానీ, సొంత వైద్యం వాడొద్దు. వీటితో పాటు ఏమేం జాగ్రత్తలు తీసుకోవాలో వర్తుర్ మణిపాల్ హాస్పిటల్ గైనకాలజీ కన్సల్టెంట్ డా. హీరా మర్ది మాటల్లో తెలుసుకోండి. గర్భస్రావం అనేది గర్భంలో ఏర్పడిన పిండాన్ని తీసేయడం. ఇందుకోసం డాక్టర్స్ 10 వారాల వరకూ గర్భాన్ని తొలగించడానికి ట్యాబ్లెట్స్‌ని ఇస్తారు. దీని వల్ల గర్భస్రావం తగ్గుతుది. మొదటి ఏడు వారాల్లోపు మాత్రలతో గర్భాన్ని తొలగించడం అవుతుంది.ప్రకారం, మాత్రల్ని వాడి గర్భంలో 7 వారాల, 49 రోజుల్లోగా గర్భ స్రావం చేయొచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థల ప్రకారం, వైద్య గర్భ స్రావానికి 10 వారాల సమయం ఉంటుంది. కానీ, ఇది డాక్టర్స్ మాత్రమే పరీక్షించి చెబుతారు. సాధారణంగా, ఈ సందర్భంల ఎన్ని వారాలు గడిచిపోయాయో తెలుసుకోవడానికి లాస్ట్ పీరియడ్స్ గుర్తుపెట్టుకోవాలి. డాక్టర్స్ ప్రకారం, మీరు నివసిస్తున్న ప్రదేశాలు బట్టి కూడా చట్టాలు భిన్నంగా ఉంటాయి. డాక్టర్స్ సూచించిన ప్రకారం మెడిసిన్ తీసుకుంటే మంచిది. అయితే, ఈ మెడిసిన్ తీసుకునేటప్పుడు మీరు కొన్ని సమస్యల్ని ఎదుర్కునే అవకాశం ఉంది. అవి హార్మోన్ల మార్పులు, తిమ్మిర్లు, నొప్పులు ఉంటాయి. పీరియడ్స్ టైమ్‌లో బ్లీడింగ్ నార్మల్ కంటే ఎక్కువగా ఉంటుంది. ఇది మాత్రమే కాదు. రక్తస్రావం మరికొన్ని రోజులు ఎక్కువగా ఉండొచ్చు. కొందరికి విపరీతమైన వికారం, అలసట, బలహీనత కూడా ఉంటుంది. ఇది కొద్దిగా ఉంటాయి. చాలా రోజుల పాటు సమస్య ఉంటే డాక్టర్‌ని సంప్రదించడం మంచిది. మీరు అబార్షన్ గురించి వెళ్ళినప్పుడు డాక్టర్స్ అవసరమైన చర్యలు తీసుకుంటారు.



# ప్రభాస్ నా మంచి కోరుతున్నాడు





మంచు విష్ణు నటించిన 'కన్నప్ప' మూవీలో ప్రభాస్ రుద్ర పాత్రలో కనిపించనున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా విష్ణు తాజాగా ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్ తో తనకున్న అనుభందాన్ని గుర్తు చేసుకున్నారు. తామిద్దరం మంచి స్నేహితులమని అన్నారు. స్టార్‌డమ్ గురించి పట్టించుకోకుండా తన లోకంలో తానుంటాడని కొనియాడారు. రక్త సంబంధీకులే తన ఎదుగుదలను కోరుకోవడం లేదని, ప్రభాస్ మాత్రం తన సక్సెస్ కోరుకుంటున్నాడని విష్ణు కాస్త ఎమోషనల్ గా మాట్లాడారు. ఇంకా ఏం మాట్లాడారంటే..

మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ పాన్ ఇండియా మూవీ 'కన్నప్ప'. తన హోమ్ ప్రొడక్షన్ లో భారీ బడ్జెట్ తో ఈ హిస్టారికల్ ఫాంటసీ డ్రామాని తెరకెక్కించారు. ఇందులో రెబల్ స్టార్ ప్రభాస్ తో పాటుగా.. మోహన్ లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ లాంటి పాపులర్ స్టార్స్ నటిస్తున్నారు. ప్రమోషనల్ కంటెంట్ తోనే ఆడియన్స్ దృష్టిని ఆకర్షించిన ఈ చిత్రం.. జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ కోసం ఇటీవలే యూఎస్ వెళ్లిన విష్ణు.. అక్కడ ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో ప్రభాస్ పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసారు.

'కన్నప్ప' సినిమాలో రుద్ర అనే పాత్రలో ప్రభాస్ కనిపించనున్నారు. ఆల్రెడీ రిలీజైన ఫస్ట్ లుక్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఆయనది స్పెషల్ రోల్ అయినప్పటికీ, సినిమాపై హ్యూజ్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. నార్త్ లో భారీ అంచనాలు ఏర్పడేలా చేసింది. ఇక మంచు విష్ణు ఎక్కడికి వెళ్లినా ప్రభాస్ గురించి మాట్లాడుతున్నారు. డార్లింగ్ తో తనకున్న అనుబంధాన్ని చాటుకుంటున్నారు. సినిమాలో నటించినందుకుగాను ఒక్క రూపాయి కూడా రెమ్యునరేషన్ తీసుకోలేదని తెలిపారు. ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటానని లేటెస్ట్ ఇంటర్వ్యూలో విష్ణు అన్నారు.

"ప్రభాస్ ని నేను ఏకవచనంతో తిడుతుంటాను. మేము చాలా క్లోజ్. అతను ఎంత పెద్ద స్టార్ అనేది అతడికి తెలియదు. అతని లోకంలో అతను ఉంటాడు.. ఎవరి గురించి పట్టించుకోడు. అతని లైఫ్ అతనిది. షూటింగ్ కి వచ్చాడా వెళ్లిపోయాడా.. అంతే. ప్రభాస్‌లా చాలా తక్కువమంది ఉంటారు. కెరీర్ బిగినింగ్ లో అందరూ అలానే ఉంటారు. కానీ ఆసియాలోనే బిగ్గెస్ట్ స్టార్స్ లో ఒకరిగా ఉంటూ కూడా అంత హంబుల్ గా ఉండటం అతని గొప్పతనం. 'నువ్వు ఏ రోజుకీ మారకూడదు ప్రభాస్.. నువ్వు ఇలాగే ఉండాలి' అని అంటే.. 'ఏముంది, మనం ఎప్పుడూ ఇంతే కదా' అన్నాడు. అతను ఎల్లప్పుడూ అలానే ఉంటాడు"

"15 ఏళ్ల క్రితం ఓసారి నేనూ ప్రభాస్ మాట్లాడుకుంటున్నప్పుడు, 'నువ్వు ఎందుకు ఎక్కువ కలవవు' అని అడిగాడు. నన్ను ఎక్కువ కలిస్తే నేను నీకు నచ్చను బ్రదర్ అన్నాను. 'మూడు నెలలకో ఆరు నెలలకో ఒకసారి కలుసుకుంటే, మనం ఎప్పటికీ గ్రేట్ ఫ్రెండ్స్ గా ఉంటాం. ఎందుకంటే మనిద్దరం వేర్వేరు బడుల నుంచి వచ్చాం. నేను లేచే టైం.. నీ పడుకునే టైం. రెండూ డిఫరెంట్. అయినా సరే మనం ఎప్పటికీ మంచి సోదరులమే' అని చెప్పాను. రక్తం పంచుకొని పుట్టినవాళ్లే ఈరోజు నా పతనాన్ని కోరుకునేటప్పుడు.. నేను, ప్రభాస్ రక్తం పంచుకొని పుట్టకపోయినా నా మంచి కోరి నా సక్సెస్ కోరుతున్నాడు. ఎన్ని జన్మలకైనా అతనికి నేను రుణపడి ఉంటాను. నిజంగా ప్రభాస్ కి నేను కృతజ్ఞుడిగా ఉంటాను" అని మంచు విష్ణు అన్నారు.

# అల్లు అర్జున్‌తో లవ్ స్టోరీ..



మెగా బ్రదర్ నాగబాబు కుమార్తె నిహారిక కొణిదెల మల్టీ టాలెంటెడ్ అనిపించుకుంది. హీరోయిన్ గా, హోస్టుగా చేసిన మెగా డాటర్.. నిర్మాతగానూ రాణిస్తోంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ అనే బ్యానర్ స్థాపించి ఓవైపు వెబ్ సిరీసులు, మరోవైపు సినిమాలు నిర్మిస్తోంది. అందరూ కొత్తవాళ్లతో 'కమిటీ కుర్రోళ్లు' అనే మూవీ తీసి బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టింది. ప్రస్తుతం చిన్న, మీడియం రేంజ్ ప్రాజెక్ట్స్ డీల్ చేస్తున్న నిహారిక.. భవిష్యత్ లో స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ సినిమాలు రూపొందించాలని ఆశ పడుతోంది. 'కమిటీ కుర్రోళ్లు' సినిమాకి గాను నిహారిక ఇటీవల ఓ అవార్డుల కార్యక్రమంలో 'వర్సటైల్ ప్రొడ్యూసర్ ఆఫ్ ఇది ఇయర్' పురస్కారాన్ని అందుకుంది. ఒకవేళ అవకాశం వస్తే నిర్మాతగా టాలీవుడ్ హీరోల్లో ఎవరెవరితో ఎలాంటి జానర్ సినిమాలు చేస్తారు? అని యాంకర్ ఈ సందర్భంగా ప్రశ్నించారు. దీనికి నిహారిక స్పందిస్తూ.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నుంచి చాలా యాక్షన్ చూసేశాం కాబట్టి, ఒక మంచి లవ్ స్టోరీ చేస్తానని తెలిపింది.

సూపర్ స్టార్ మహేష్ బాబుతో మైథలాజిక్ మూవీ చేస్తానని నిహారిక చెప్పింది. రెబల్ స్టార్ ప్రభాస్ తో ఒక కామెడీ సినిమా చేయాలనుందని తెలిపింది. 'బుజ్జిగాడు' సినిమాలో ఆయన కామెడీ చాలా బాగా నచ్చిందని, అందుకే అలాంటి జోనర్ లో చేస్తే బాగుంటుందని మెగా తనయ పేర్కొంది. ఒకవేళ డైరెక్షన్ చేస్తే మాత్రం తొలి సినిమా తన అన్న మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌తో చేస్తానని చెప్పుకొచ్చింది. మహేష్ బాబు, ప్రభాస్, అల్లు అర్జున్ లతో సినిమాలు తీయాలనే మెగా డాటర్ కోరిక నెరవేరాలని అభిమానులు కోరుకుంటున్నారు. కాకపోతే ప్రస్తుతం వందల కోట్ల బడ్జెట్ తో భారీ సినిమాలు చేస్తున్న అగ్ర హీరోలతో ప్రాజెక్ట్ సెట్ చేయడానికి చాలా టైం పట్టొచ్చని భావిస్తున్నారు. ప్రభాస్, మహేష్ లతో నిహారిక చెప్పిన జోనర్స్ వర్కౌట్ అవుతాయేమో కానీ.. బన్నీతో ప్రేమ కథ అంటే కష్టమే అని అంటున్నారు. 'పుష్ప 2' తర్వాత అల్లు అర్జున్ క్రేజ్ నెక్స్ట్ లెవల్ కు చేరింది. ఇప్పుడు ఇంటర్నేషనల్ స్థాయికి చేరుకోడానికి ప్లాన్ చేసుకుంటున్నారు. కాబట్టి ఒకవేళ నిజంగానే నిహారికకు అల్లు అర్జున్ తో సినిమా చేసే ఛాన్స్ లభించినా, లవ్ సినిమాలు చేసే అవకాశం లేదు.

# 'అఖండ 3' కూడా ఉంటుందట



బాలయ్య ఫ్యాన్స్‌కి మాంచి కిక్ ఇచ్చే అప్‌డేట్‌గా మారింది. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీ మొత్తంలో సీక్వెల్స్ ట్రెండ్ నడుస్తున్న నేపథ్యంలో 'హిట్' సిరీస్ తరహాలో 'అఖండ' సిరీస్ రూపొందించాలన్న బోయపాటి ప్లాన్‌పై ఆసక్తికర చర్చ సాగుతోంది. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్లో వస్తోన్న తాజా చిత్రం 'అఖండ 2'. గతంలో వచ్చిన 'అఖండ' మూవీకి ఇది సీక్వెల్‌గా వస్తోంది. వీరిద్దరి కాంబినేషన్లో ఇప్పటివరకు వచ్చిన సింహా, లెజెండ్, అఖండ చిత్రాలు ఒకదానికి మించి మరొకటి సక్సెస్ అయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 'అఖండ 2'ని అంతకుమించి తీర్చిదిద్దేలా బోయపాటి శ్రీను తెగ కష్టపడుతున్నాడు. 'అఖండ 2'ని 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ప్రొడ్యూస్ చేస్తున్నారు. బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇందులో ఆధ్యాత్మిక అంశాలతో పాటు హై యాక్షన్ సీన్స్ ఉండేలా బోయపాటి గట్టిగానే ప్లాన్ వేస్తున్నాడు. అఖండ మూవీకి మించి మరో రేంజులో తమన్ మ్యూజిక్ రెడీ చేస్తున్నాడట. తాజాగా 'అఖండ 2'కి సంబంధించి ఓ అప్‌డేట్ హల్‌చల్ చేస్తోంది. ఈ సినిమాకి మూడో భాగం కూడా ఉందంట. 'అఖండ 2'లో ఎవరూ ఊహించని ట్విస్ట్ ఉంటుందట. అక్కడ ఎంట్రీ ఇచ్చే ఓ పాత్రతో ఫ్లాష్‌బ్యాక్‌తో 'అఖండ 3' తీసేందుకు బోయపాటి అప్పుడే కథ రెడీ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇది నిజమో కాదో తెలియదు కానీ.. ఈ వార్త మాత్రం బాలయ్య ఫ్యాన్స్‌కి మంచి కిక్ ఇస్తోంది. ప్రస్తుతం అన్ని సినీ ఇండస్ట్రీల్లోనూ సీక్వెల్స్ ట్రెండ్ నడుస్తున్న వేళ.. 'అఖండ'ని కూడా ఓ సిరీస్ మాదిరిగా క్రియేట్ చేయాలని బోయపాటి ప్లాన్ అట. తెలుగులో 'హిట్' సిరీస్ మాదిరిగానే 'అఖండ' సిరీస్‌లో మరిన్ని చిత్రాలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు 'హిట్ 4'లో హీరో కార్తి నటించనుండగా.. 'హిట్ 5'లో బాలయ్య సూపర్ రోల్‌లో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు రజినీకాంత్ హీరోగా నటిస్తోన్న 'జైలర్ 2'లో బాలకృష్ణ ఏపీ పోలీస్‌గా కీలక పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. అలాగే తమిళంలో 'గుడ్ బ్యాడ్ అగ్లీ'తో హిట్టు అందుకున్న డైరెక్టర్ అధిక్ రవిచంద్రన్‌తోనూ బాలయ్య ఓ సినిమా చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# ఒక్క హిట్టుతో మారిన తలరాత..



2022లో అల్లూరి చిత్రంతో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చిన కయాదు లోహర్‌కి తక్కువగానే అవకాశాలు వచ్చాయి. కానీ 2025లో తమిళంలో విడుదలైన డ్రాగన్ సినిమా ఆమె కెరీర్‌ను మలుపుతిప్పింది. గ్లామర్‌కి తోడు నటనకు స్కోప్ ఉన్న పాత్రలో మెప్పించిన కయాదు, ఇప్పుడు వరుస అవకాశాలతో బిజీగా ఉంది. నానితో ది ప్యారడైజ్, ధనుష్, శింబు చిత్రాల్లో కూడా అవకాశం దక్కనుందని టాక్. డ్రాగన్కు ముందు రూ.30 లక్షలు తీసుకున్న కయాదు, హిట్ తర్వాత రూ.2 కోట్లకు రెమ్యునరేషన్ పెంచిందట. ధనుష్‌తో నటిస్తే ?3 కోట్లు అందుకునే అవకాశం ఉంది. చిన్న సినిమా అయినా సరైన సక్సెస్ ఇస్తే హీరోయిన్ రేంజ్ ఎలా మారుతుందో కయాదు ఉదాహరణగా నిలిచింది.

ఇండస్ట్రీలోకి ఎప్పుడొచ్చామన్నది కాదు ఎంత త్వరగా హిట్టు కొట్టామన్నదే ముఖ్యం. అయితే 'డ్రాగన్' బ్యూటీ కయాదు లోహర్ విషయంలో మాత్రం హిట్టు కాస్త ఆలస్యమైంది. 2021లో కన్నడ చిత్రం మొగిల్‌పేటతో సినిమాల్లో అరంగ్రేటం చేసిన కయాదు... 2022లో శ్రీవిష్ణు హీరోగా తెరకెక్కిన 'అల్లూరి' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే ఆ సినిమాతో మంచి మార్కులు కొట్టేసినా ఆమెకు అవకాశాలు మాత్రం రాలేదు. ఆ తర్వాత ఇతర భాషల్లో కొన్ని సినిమాలు చేసినా క్రేజ్ మాత్రం రాలేదు. ఈ ఏడాది తమిళంలో ప్రదీప్ రంగనాథ్ సరసన నటించిన 'డ్రాగన్' మూవీ ఆమె జాతకాన్నే మార్చేసింది. గ్లామర్‌తో పాటు నటనకు ఆస్కారమున్న పాత్ర కావడంతో సత్తా చూపించింది. ఈ మూవీ తమిళంలో పాటు తెలుగులోనూ ఆమెకు వరుస అవకాశాలు వస్తున్నాయి. నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న 'ది ప్యారడైజ్' చిత్రంలో హీరోయిన్‌గా కయాదు లోహర్ ఎంపికైనట్లు ప్రచారం జరుగుతోంది.

'డ్రాగన్' మూవీకి సంబంధించి ఈ బ్యూటీకి కేవలం రూ.30లక్షలే ఇచ్చారట. అయితే ఈ సినిమా బంపర్ హిట్టు కొట్టడంతో ఆ తర్వాత మరో రూ.70లక్షలు ఇచ్చి మొత్తం రూ.కోటి ముట్టజెప్పారట. దీంతో తన నెక్స్ట్ సినిమాలకి ఏకంగా రూ.2కోట్లు డిమాండ్ చేస్తోందట ఈ అమ్మడు. ప్రస్తుతం తమిళంలో అధర్వకు జంటగా నటిస్తోన్న కయాదు లోహర్.. ధనుష్, శింబు సినిమాల్లోనూ ఛాన్సులు అందుకున్నట్లు తెలుస్తోంది. శింబు 49వ చిత్రంలో నటిస్తోన్న కయాదు.. 'పోర్ తొళిల్' ఫేమ్ విఘ్నేశ్ రాజా దర్శకత్వంలో ధనుష్ హీరోగా నటించనున్న చిత్రంలోనూ ఆమెను తీసుకునేందుకు చర్చలు నడుస్తున్నాయట. ధనుష్‌తో జతకడితే ఆ అమ్మడి రెమ్యునరేషన్ రూ.3కోట్లు దాటే ఛాన్స్ ఉందని అంటున్నారు.

# అప్పుడు మహేష్, ఇప్పుడు టామ్ క్రూజ్



సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండేవారికి నిహారిక ఎన్ఎమ్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. ఆమె ఒక ఇన్‌ఫ్లూయెన్సర్, యూట్యూబర్, డిజిటల్ క్రియేటర్. తన వీడియోలతో విపరీతమైన ఫాలోయింగ్ సంపాదించుకుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు కారణంగా ఈ బ్యూటీ తెలుగు ఆడియన్స్ దృష్టిలో పడింది. 'మేజర్' మూవీ ప్రమోషన్స్ లో భాగంగా సినిమా టికెట్ల కోసం మహేష్, నిహారిక క్యూలో నిలబడినట్లు క్రియేట్ చేసిన ఓ వీడియో అప్పట్లో తెగ వైరల్ అయింది. దాంతో టాలీవుడ్ లోనూ అమ్మడికి పాపులారిటీ వచ్చింది. ఇటీవలే హీరోయిన్ గా తెరంగేట్రం చేసిన నిహారిక.. ఇప్పుడు ఏకంగా హాలీవుడ్ స్టార్ టామ్ క్రూజ్‌ను మీట్ అయింది.

టామ్ క్రూజ్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'మిషన్ ఇంపాజిబుల్: ది ఫైనల్ రెకనింగ్'. ఇది 2023లో వచ్చిన 'మిషన్ ఇంపాజిబుల్: డెడ్ రెకనింగ్' సినిమాకి సెకండ్ పార్ట్. %వీ×% ఫ్రాంచైజీలో 8వ సినిమాగా రూపొందింది. గ్లోబల్ వైడ్ గా సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ చిత్రం.. ఈరోజు (మే 17) ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. తాజాగా లండన్ లో సినిమా ప్రీమియర్ జరిగింది. ప్రమోషన్స్‌లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్స్ ను ఈ ప్రీమియర్ షోకు టీమ్ ఆహ్వానించింది. దీనికి నిహారిక ఎన్ఎమ్ కి కూడా ఇన్విటేషన్ అందింది. ఈ క్రమంలోనే యూకే వెళ్లి టామ్ క్రూజ్ ను కలిసింది.. ఫొటోలకు పోజులిచ్చింది.

టామ్ క్రూజ్‌ను కలిసిన విషయాన్ని నిహారిక సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఈ మిషన్ పాజిబుల్ అయినందుకు చాలా ఉత్సాహంగా ఉందని తెలిపింది. టామ్ ను మీట్ అవడం ఆశ్చర్యంగా ఉందని, తన కలను నిజం చేసినందుకు మిషన్ ఇంపాజిబుల్ టీంకి ధన్యవాదాలు అని నిహారిక రాసుకొచ్చింది. 'ఓం శాంతి ఓం' సినిమా మ్యూజిక్ ని జోడించి, ఓ స్పెషల్ వీడియోను ఆమె ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది. టామ్ తన చేయి పట్టుకొని నడిపిస్తుంటే అమ్మడు మురిసిపోయింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అప్పుడు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో, ఇప్పుడు హాలీవుడ్ సూపర్ స్టార్ టామ్ క్రూజ్‌తో అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. 'పెరుసు' అనే తమిళ సినిమాతో నిహారిక ఎన్ఎమ్ హీరోయిన్ గా పరిచయమైంది. వైభవ్ తో కలిసి నటించిన ఈ చిత్రానికి ఓటీటీలో అనూహ్య స్పందన లభించింది. దీంతో నిహారికకు మరిన్ని ఆఫర్స్ వస్తున్నాయి. ఇప్పటికే అధర్వ మురళి హీరోగా తెరకెక్కుతున్న 'ఇదయం మురళి' చిత్రంలో నటించే అవకాశం అందుకున్నట్లు తెలుస్తోంది.

# కోపం వచ్చి థియేటర్లో ఒకడ్ని కొట్టేశా..



సిరివెన్నెల సీతారామశాస్త్రితో కృష్ణవంశీ తనకున్న బంధం, అనుబంధం గురించి చెప్పుకొచ్చాడు. ఎప్పుడు? ఎక్కడ? ఎలా పరిచయం అయింది.. అసలు ఆయన రాసిన పాటల్లో మొదటగా విన్నది ఏంటి? ఆ అనుభవం ఏంటి? అనే విషయాల గురించి నా ఉఛ్వాసం కవనం అనే ప్రోగ్రాంలో కృష్ణవంశీ పంచుకు న్నారు. ప్రస్తుతం ఈ పాత ఇంటర్వ్యూలోని విషయాలు నెట్టింట్లో ట్రెండ్ అవుతున్నాయి. ఊర్లో ఖాళీగా తిరుగుతూ ఉన్నప్పుడు సినిమాల్లోకి రావాలని కృష్ణవంశీ అనుకున్నాడట. కానీ ఎలా రావాలన్నది? ఏం కావాలన్నది? క్లారిటీ ఉండేది కాదట.

ఆ టైంలోనే సిరివెన్నెల సినిమాను కృష్ణవంశీ చూశాడట. ఆ సినిమా సరిగ్గా ఎక్కడం లేదట. సడెన్‌గా ఆది భిక్షువుని ఏమీ అడిగేది అనే పాట విని షాక్ అయ్యాడట. అదేంటి? దేవుడ్ని తిడుతూ పాట రాశాడు అని అనుకున్నాడట. థియేటర్లో పక్కన కూర్చున్న వాడు ఆ పాట గురించి ఏదో కామెంట్ చేస్తే అతడ్ని కృష్ణవంశీ కొట్టేశాడట. అది తన ఊరు కాబట్టి.. తన కోసం కొంత మంది వచ్చి అవతలి వాడ్ని కొట్టి పంపించేశారు అని కృష్ణవంశీ చెప్పుకొచ్చాడు.

అప్పటి వరకు పాటలు అంటే వేటూరి అనుకున్నాడట. ఆ పాటని కూడా ఆయనే రాసి ఉంటాడని అనుకుంటే.. కొత్తగా సిరివెన్నెల పేరు కనిపించిందట. వెంటనే పాటల పుస్తకం కొనుక్కుని ఆ లైన్స్ అన్నీ నోట్ చేసుకున్నాడట. ఆ పాటలోని భావం ఎంతో నచ్చిందని, అప్పటికి నిందాస్తుతి అనేది ఉంటుందని కూడా తనకు తెలీదని కృష్ణవంశీ చెప్పుకొచ్చాడు. ఆ తరువాత ఇండస్ట్రీలోకి వచ్చి లైట్ బాయ్, కెమెరా అసిస్టెంట్, ఎడిటింగ్ ఇలా అన్ని డిపార్ట్మెంట్లలో పని చేస్తూ ఉన్నానని తెలిపాడు. రాజేంద్ర ప్రసాద్, చంద్రమోహన్ సినిమాకి కూడా అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేస్తున్న టైంలో సిరివెన్నెల సీతారామశాస్త్రిని మొదటి సారి చూశాడట. ఆ మూవీ కోసం ఓ పాట రాసేందుకు అక్కడకు సిరివెన్నెల వచ్చారట.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,